Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 245 పేజీలు 8 వెల : 5 ఫిబ్రవరి 09 ఆదివారం 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## ఢిల్లీలో అవినీతి ఆప్‌ను చీపురుతో ఊడ్చేశారు

అవినీతికి రాజకీయాల్లో తావు లేదని తేల్చారు

ఢిల్లీ ఫలితాలపై కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు



2లో..

## ట్రంప్ ఆదేశాలకు చుక్కెదురు



2లో..

ఉద్యోగుల సెలవుపై ఆర్డర్‌కు కోర్టు బ్రేక్

## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం



2లో..


'ఈ ఎన్నికల్లో ప్రజాతీర్పును మేము వినమ్రంగా అంగీకరిస్తున్నాం.

బిజెపికి అభినందనలు తెలిపిన కేజ్రీవాల్



## 10న చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం

### విజన్ డాక్యుమెంట్ తదితర అంశాలపై చర్చ



అమరావతి:ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరుగనున్నది. 229, 230 వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా గత ఏడాది అక్టోబరు 17 తేదీన ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది. ఎల్లుండి జరగబోయే సమావేశంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై సమీక్ష, 228 వ బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టు పైన ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. టిడ్కో ఇళ్లు, డ్వాక్రా రుణాలు, ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, పీఎం స్వానిధి లాంటి కేంద్ర పథకాలపైనా సమీక్షించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్వర్క్ డిజిటల్ జిల్లాల అంశంపైనా ఎస్-ఎల్ బీసీ చర్చించనున్నది. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర శాఖల మంత్రులు.. ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

### మోడీపై నమ్మకంతో బిజెపి గెలుపు ఢిల్లీ ఫలితాలపై చంద్రబాబు

అమరావతి: ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ఉన్న నమ్మకంతోనే దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దిల్లీ ఎన్నికల ఫలితాలపై ఉండవల్లిలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. దిల్లీ ప్రజలు సరైన సమయంలో సరైన పార్టీని ఎన్నుకున్నారన్నారు. '1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఆర్థిక సంస్కరణలను తెలుగుబిడ్డ పీవీ తీసుకువచ్చారు. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9 రెట్లు పెరిగింది. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుంది.. మౌలిక వసతులు వస్తాయి. తెలుగు రాష్టాల్లో 3వేల డాలర్ల (సుమారు రూ.2.63 లక్షలు) తలసరి ఆదాయం ఉంది. బిహార్‌లో తలసరి ఆదాయం ఇంకా 750 డాలర్లే ఉంది. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లాం. మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయి. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకం. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలికినట్టే.

## ఢిల్లీ పీఠంపై కమలదళం



2లో..

- ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం
- ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు
- జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి
- పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి
- ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ

**ఢిల్లీ ప్రజలు అభివృద్ధి కోసం బిజెపికి ఓటేశారు వారికి సెల్యూట్ చేస్తున్నా...ప్రధాని మోడీ వెల్లడి**

27 ఏళ్లపాటు కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీపార్టీ పాలన చూసిన దిల్లీ ఓటర్లు ఈసారి భాజపా కు అవకాశం ఇచ్చారు. కమలం పార్టీకి భారీ విజయాన్ని కట్టబెట్టారు. అందుకుగానూ ప్రధాని మోదీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. దిల్లీ ఓటర్లకు సెల్యూట్ అంటూ ఎక్స్ వేదికగా సంతోషం వ్యక్తంచేశారు. భాజపాకు చరిత్రాత్మక విజయాన్ని కట్టబెట్టిన సోదరసోదరీమణులకు అభినందనలు తెలియజేశారు. ఇక అభివృద్ధి తమ గ్యారంటీ

## శీష్‌మహహల్ ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి

ఆమ్ ఆద్మీకి అద్దాల మేడ ఎలా అంటూ విమర్శలు

అవినీతి వ్యతిరేక ఉద్యమంతో రాజకీయాల్లోకి కేజ్రీవాల్

అన్నా హజారే సూచనలు సైతం పాటించని నైజం



2లో..

## అన్నిరంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం



### ఎపి అవినాశ్ రెడ్డి ఘాటు విమర్శలు

**వైఎస్ఆర్ కడప:** కూటమి ప్రభుత్వం అన్ని విధాలా విఫలం అవుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ జిల్లా జెడ్పీ మీటింగ్ అనంతరం అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ' రైతులకు రూ.20 వేలు ఇస్తామన్నారు. ఇంతవరకు ఇచ్చింది లేదు. మా అధినేత వైఎస్ జగన్ 9 గంటల విద్యుత్ సరఫరా ఇస్తే దాన్ని 7 గంటలకు కుదించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే జరిగితే రో÷-లడెక్కుతాం.రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. పంటల బీమా లేదు. కనీసం బీమా ప్రీమియం కూడా రైతులే కట్టుకోవాల్సి వస్తోంది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ దరఖాస్తులు వేలల్లో పెండింగులో ఉన్నాయి. వాటినీ మంజూరు చేయడం లేదు. గతంలో ఉన్న పథకాలూ అమలు చేయడం లేదు. గొప్పలు చెప్పుకున్న సూపర్ సిక్స్ అమలు అంతకన్నా లేదు. కానీ ఈ 9 నెలల్లో రూ.1.40 లక్షల కోట్లు అప్పు మాత్రం తెచ్చారు..ఎక్కడ ఖర్చు చేశారో తెలియదు. చంద్రబాబు అనుభవం ఉన్న ఆర్థిక వేత్త అని చెప్పుకుంటారు. ఆయన కచ్చితంగా సూపర్ సిక్స్ అమలు చేసి తీరాల్సిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే ఆనాడు హామీలు ఇచ్చారు కదా. హామీలు అమలు చేయాల్సిన బాధ్యత వారిదే. ఆనాడు అలవిగాని హామీలు ఇచ్చి..ఓటరు దేవుడా అంటూ దండాలు పెట్టి ఇప్పుడు ఘోరంగా మోసం చేస్తున్నారు. ' అని అన్నారు.



2లో..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫోకస్

కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వెళ్తే వెంటపడి మరీ తంతారు

అసమర్థ పాలనతోనే వారికి ఈ దుస్థితి : మాజీ మంత్రి కేటీఆర్

## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చావుదెబ్బ



హైదరాబాద్: ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కొట్టారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలిందని విమర్శించారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఘోర పరాజయంలో రాహుల్, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘమని సెటైర్లు గుప్పించారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌కు ఓట్లు పడతాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైందని ఆక్షేపించారు. ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన ఆ పార్టీకి బెడిసికొట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణను మళ్లీ నిర్వహించాలని సూచించారు. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసిన తర్వాత అప్పుడు ఇతర రాష్ట్రాల్లో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేసుకోవాలని హితవు పలికారు. లేదంటే రేవంత్ ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీష్‌రావు హెచ్చరించారు.

# ఢిల్లీ పీఠంపై కమలదళం

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏడ్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజ్రీవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజ్రీవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని



విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజ్రీవాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజ్రీవాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.

## ఢిల్లీలో అవినీతి ఆప్‌ను చీపురుతో ఊడ్చేశారు

కరీంనగర్:ఢిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని , ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ఇక తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవబోతున్నామని అన్నారు. తెలంగాణలో రాబోయేది బిజెపి అధికారమేనని అన్నారు. శనివారం కరీంనగర్‌లో బీజేపీ పట్టభద్రుల సంకల్పయాత్ర జరిగింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఈ యాత్రలో పాల్గొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ప్రజలు అనుకున్నారని బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని అన్నారు. మేధావివర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మేధావివర్గం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది బీజేపీ ఒక్కటేనని బండి సంజయ్ పేర్కొన్నారు.

## ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బిజెపికే పట్టం కట్టారు. 47 సీట్లలో బిజెపి
ముందంజలో ఉంది. దీంతో బిజెపికి గెలుపు ఖరారు కానుందనే సంకేతం కనిపిస్తోంది. మరోవైపు ఆప్ 23 సీట్లలో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజీవ్రాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రానున్న బిజెపికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశమిచ్చారు. 'ఈ ఎన్నికల్లో ప్రజాతీర్పును మేము వినమ్రంగా అంగీకరిస్తున్నాం. ఈ సందర్భంగా అధికారంలోకి రానున్న బిజెపికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఓటు వేసిన ప్రజలకు వారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని నేను ఆశిస్తున్నాను. మేము అధికారంలో ఉన్న పదేళ్లలో ఆరోగ్యం, విద్య మౌలిక సదుపాయాల కల్పన రంగాల్లో ఎన్నో పనులు చేశాం. అయితే ఇప్పుడు నిర్మాణాత్మక ప్రతిపక్షంగానే కాకుండా ప్రజల్లోనే ఉంటూ వారికి సేవ చేస్తూనే ఉంటాం. మేము అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదు. ప్రజలకు సేవ చేసే మాధ్యమంగా భావించే రాజకీయాల్లోకి వచ్చాం' అని ఆయన పేర్కొన్నారు.

## ట్రంప్ ఆదేశాలకు చుక్కెదురు

న్యూయార్క్: ప్రపంచంలోని అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ' లోని ఉద్యోగులను సెలవుపై పంపిస్తూ అధ్యక్షుడు ట్రంప్ జారీ చేసిన సంగతి ఆదేశాలకు తాజాగా బ్రేక్ పడింది. అమెరికాలోని ఫెడరల్ న్యాయమూర్తి కార్ల్ నికోల్స్ ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయంతో విదేశాలలోని యూఎస్ఏఐడీ ఉద్యోగులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అసోసియేషన్, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఉద్యోగులు వాదించారు. ఈ వాదనలతో కోర్టు ఏకీభవించింది. దీంతో ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తునట్లు జడ్జి పేర్కొన్నారు. అంతేకాక.. ఇప్పటికే సెలవులో ఉన్న యూఎస్ఏఐడీ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు 'యూఎస్ఏఐడీని మూసివేయాలి' అంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా రాసుకొచ్చారు. యూఎస్ఏఐడీలో 10 వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని సూచిస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులోభాగంగా 30 రోజుల్లోగా వారంతా ఇళ్లకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. ఆదేశాలకు ముందు ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్ఏఐడీ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్ఏఐడీను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది.

## శీష్‌మహహల్ ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి

**న్యూఢిల్లీ:** 2011 దిల్లీ జంతర్‌మంతర్.. అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నాహజారే దీక్ష.. ఆ వేదికపై కళ్లద్దాలు పెట్టుకొని అటూ ఇటూ తిరుగుతున్న ఒక మధ్యవయస్కుడు మీడియా దృష్టిలో పడ్డాడు. మధ్యతరగతికి ప్రతిబింబంగా ఉన్న ఆయనే అరవింద్ కేజీవ్రాల్. అన్నా హజరే ఉద్యమంతో ఎదిగి అనంతరం ఆమ్‌ఆద్మీ పార్టీని నెలకొల్పి దేశంలో అవినీతి వ్యతిరేక ఉద్యమకారులకు ఆశాకిరణంగా కనిపించాడు. ఎమర్జెన్సీ కాలంలో లోక్‌నాయక్ జయప్రకాశ్ ఉద్యమం తరహాలో దేశానికి ఆదర్శవంతంగా మారుతాడని ప్రజాస్వామ్యవాదులు ఆకాంక్షించారు. అయితే జన్‌లోక్‌పాల్ అని నినదించిన కేజీవ్రాల్ కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చుబెట్టి తన అధికార నివాసాన్ని మరమ్మతులు చేసుకోవడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమైంది. ఢిల్లీ ఓటర్లకు దేశంలోని ఇతర ప్రాంతాల ఓటర్లకు చాలా తేడా ఉంటుంది. ఎక్కువ మధ్యతరగతి ఉద్యోగ ఓటర్లతో పాటు దేశం నలుమూలల నుంచి వచ్చిన వారితో సహజంగానే చైతన్యం ఎక్కువగా ఉంటుంది. అందుకనే ఆయన సారథ్యంలో ఏర్పడిన ఆమ్‌ఆద్మీ పార్టీకి వారు మద్దతు ప్రకటించారు. స్థాపితమైన కొద్దినెలల్లోనే 2013లో జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 సీట్లకు గాను ఏకంగా 28 సీట్లు గెలుచుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసినా కొద్దికాలానికే పడిపోవడంతో 2015లో ఎన్నికలు నిర్వహించగా ఏకంగా 67 సీట్లు గెలవడంతో ప్రధాన రాజకీయపక్షాలు ఉలిక్కిపడ్డాయి. తరువాత 2020లో జరిగిన ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకున్నారు. మరోసారి విజయం సాధిస్తామని ఆశిస్తున్న తరుణంలో ఓటమి పాలవడం గమనార్హం. అవినీతి వ్యతిరేక ఉద్యమానికి నేతృత్వం వహించిన అన్నాహజారే అప్పట్లో కేజీవ్రాల్‌ను పార్టీ పెట్టవద్దని కోరారట. అయితే అందుకు భిన్నంగా కేజీవ్రాల్ ఆమ్‌ఆద్మీని నెలకొల్పి దిల్లీ అంటే ఆమ్ ఆద్మీకి కోటగా మార్చాడు. మూడోసారి సీఎంగా ఉన్న పదవీకాలంలో ఆమ్‌ఆద్మీ అవినీతి ఆరోపణలతో కూరుకుపోయింది. పలువురు మంత్రులతో పాటు సీఎంగా ఉన్న కేజీవ్రాల్ మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లాల్సివచ్చింది. అవినీతికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన పార్టీ అదే ఆరోపణల్లో కూరుకుపోవడంపై మీడియాలోనూ, ప్రజల్లోను పెద్ద ఎత్తున చర్చజరిగింది. సంప్రదాయ రాజకీయపక్షాలన్నీ అవినీతితో ఉన్నవని ఆరోపించిన కేజీవ్రాల్ అందుకు భిన్నంగా పార్టీ నిర్మాణం ఉంటుందని ప్రకటించినా ఆచరణలో విఫలమయ్యాడు. దిల్లీ సీఎం అధికార నివాసానికి దాదాపు 33 కోట్ల రూపాయల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్టు 'కాగ్' నివేదిక పేర్కొనడం భాజపాకు ఆయుధమైంది.

## కేజ్రీవాల్ పతనం ఓ గుణపాఠం

రాజకీయాల్లో అవినీతిని ఊడ్చేస్తానంటూ ప్రగల్భాలు పలికి ..రాజకీయంగా అందలం ఎక్కి..అవినీతిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలే ఊడ్చి పడేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన కేజ్రీవాల్ కేవలం ప్రధాని పీఠంపై కన్నేసి ఎప్పుడైతే రాజకీయాలు మొదలు పెట్టారో అప్పుడే ఆయన పతనం ప్రారంభం అయ్యిందని చెప్పాలి. అవినీతి వ్యతిరేక రాజకీయాలు కొనసాగించివుంటు కేజ్రీవాల్ రాజకీయాల్లో వజ్రంలా నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు, ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధారాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ..కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్ధాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శించడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడించేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడించారు. రాజకీయాల్లో హీరియిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి. కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడించేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు
నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్దాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్దాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటానంటూ అబద్దాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చు కోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్దంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఓ రాజకీయ గుణపాఠంగా చూడాలి.

## మోడీ రాజకీయాలతో చిత్తయిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ: రాజకీయాల్లో ఎత్తులు పై ఎత్తులు..వ్యూహాలు, ప్రతి వ్యూహాలు సహజం. ఎదుటి పార్టీని బట్టి వ్యూహాలు పన్నాలి. అలా రాజకీయాలను మలుపుతిప్పడంతోనే అధికారం సాధ్యం. బిజెపి ఇప్పుడు ఇదే ఎత్తుగడలతో పనిచేస్తోంది. బిజెపి ఎక్కడా మడికట్టుకుని పాతకాలపు బూజుపట్టిన సిద్ధాంతాలతో లేదు. మోడీ అధికారం చేపట్టాక, రాజకీయాల గతిని మార్చారు. అందుకే ఆప్‌ను దెబ్బ కొట్టేందుకు తిరుగలేని వ్యూహం రచించారు. అవినీతి వ్యతిరేక నినాదంతో వచ్చిన కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయే వరకు వేచిచూసింది. అక్కడి నుంచే ఇక ఎదురుదాడితో రాజకీయం మొదలు పెట్టి, ఢిల్లీలో తిరుగులేని దెబ్బ కొట్టింది. బెంగాల్లో అనుసరించిన వ్యూహాన్ని బిజెపి ఢిల్లీలో అనుసరించింది. మమతా బెనర్జీ బెంగాల్లో గెలిచినా, ఎమ్మెల్యేగా ఓడారు. ఆమెను కదలకుండా చేయడంలో వ్యూహం పన్నారు. ప్రచారంలో దూకుడు ప్రదర్శించకుండా చేశారు. ఇప్పుడు కేజ్రీవాల్ విషయంలో అదే చేశారు. కేజ్రీవాల్‌ను ఓడించేందుకు వేసిన ఎత్తులు ఫలించాయి. వ్యూహాలు అనుకూలించాయి. ఆమ్ ఆద్మీ పేరుతో నేనో సామాన్యుడిని.. మీలో ఒకడినంటూ రాజకీయాల్లోకి వచ్చి.. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు గెలిచి.. ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజీవ్రాల్ మరో సామాన్యుడి చేతిలో ఓడిపోయారు. ఢిల్లీ సీఎంగా ఉంటూ.. జాతీయ రాజకీయాల్లో మోదీని నిలువరించే నాయకుడిని తానేనంటూ దేశ వ్యాప్తంగా ఆప్‌ను విస్తరించే పనిలో పడ్డారు. ఢిల్లీ తర్వాత పంజాబ్‌లో ఆప్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్‌ను కాదని, తనకు మద్దుతు ఇచ్చేలా రాజకీయ వ్యూహాలు పన్నారు. చివరికి మోదీ పన్నిన వ్యూహంలో చిక్కుకున్నారు. న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన అరవింద్ కేజీవ్రాల్.. నాలుగోసారి అదే నియోజవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. తన ప్రత్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్‌పై స్వల్ప తేడాతో ఓటమి చెందారు. తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బగా చూడాల్సి ఉంటుంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫోకస్



**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. లోకల్ బాడీ ఎన్నికలకు కేడర్‌ను గులాబీ పార్టీ సిద్ధం చేస్తోంది. శనివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో వికారాబాద్ జిల్లా నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై కేడర్‌కు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని గులాబీ పార్టీ పట్టుదలతో ఉంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా బీఆర్ఎస్ ఉంది. ఈ నేపథ్యంలో గ్రామాలను ప్రభావితం చేసే స్థానిక సంస్థల ఎన్నికలపై కారు పార్టీ దృష్టి సారించింది. మాజీమంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం ఆదివారం జరగనుంది. ఆదివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. బీసీల కులగణనతోపాటు ప్రస్తుత రాజకీయాలపై బీఆర్ఎస్ తరఫున కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది.

**కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వెళ్తే వెంటపడి మరీ తంతారు**

**అసమర్థ పాలనతోనే వారికి ఈ దుస్థితి : మాజీ మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలన వల్ల ఆ పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని, ఒకవేళ వెళితే మాత్రం వెంటపడి మరీ తంతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదని చెప్పారు. ప్రజలు తిడుతున్న తిట్లకు రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్లు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారని ఆరోపించారు. తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని చెప్పారు. సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం శనివారం తెలంగాణ భవన్‌లో జరిగింది. స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. 140ఎకరాల భూమి కోసం కొడంగల్‌లోని ఒక ఊరికి 450మంది పోలీసులను సీఎం రేవంత్ పంపించారని ఆరోపించారు. తెలంగాణలో పేదవాళ్లు బతుక వద్దా అని ప్రశ్నించారు. ఖచ్చితంగా వాళ్ల ఇళ్లను, దుకాణాలను రేవంత్ రెడ్డి కూలగొడతారని అన్నారు. అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడని.. కేసీఆర్ కూడా తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. సిర్పూర్ కాగజ్‌నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉందని తెలిపారు. కాగజ్ నగర్‌లో బీఆర్ఎస్‌ను బలోపేతం చేశామని అన్నారు. కాగజ్‌గర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని గుర్తుచేశారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని తెలిపారు. 8మంది చొప్పున కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వలేమని చెప్పినా.. ఒక్క కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. లోక్‌సభలో తాము ఉండుంటే కేంద్ర ప్రభుత్వంపై కోట్లాడే వారమని కేటీఆర్ తెలిపారు.

## రిజల్ట్ చూసైనా కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలి : రఘునందన్‌రెడ్డి



హైదరాబాద్: ఢిల్లీ ఎన్నికలు చూసైనా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, సీఎం రేవంత్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఏబీఎన్‌తో రఘునందన్ రావు మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు దమ్ము ఉంటే 76 అసెంబ్లీ 12 పార్లమెంట్‌ల పరిధిలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలని అన్నారు. ఢిల్లీ ఎన్నికలకు కేటీఆర్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. కేటీఆర్‌కు కాంగ్రెస్ మీద అంత ప్రేముంటే బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో మెర్జ్ చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో బీజేపీ సత్తా ఏంటో తెలుస్తోందని అన్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే మొహం లేని వాళ్లు మాట్లాడితే తాము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. కేటీఆర్ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత బెటర్ అని చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీకి గాడిదగుడ్డు వచ్చిందని ఎద్దేవా చేశారు. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఢిల్లీ ఫలితాలే పునరావృతం అవుతాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. తాను ఢిల్లీలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో తాను ఉండొచ్చని.. అది హై కమండ్ నిర్ణయమని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోకల్ బాడి ఎన్నికల భయం పట్టుకుందని విమర్శించారు. అందుకే ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.






# మీ పిల్లలు మొండిగా తయారయ్యారా..

మూడు నాలుగేళ్లు వచ్చేవరకూ పిల్లలు చేసే పనులన్నీ ముద్దు ముద్దుగా అనిపిస్తాయి. అయితే ఆ తర్వాత అలానే గారాబం చేస్తుంటే.. వాళ్లు చేసే పనులు మితిమీరుతుంటాయి. చెప్తే వినకపోవడం, మంచి మాటలు చెవికెక్కించుకోకపోవడం, వాళ్లు చెప్పేది-చేసేదే కరక్ట్ అన్న ధోరణి కనిపిస్తుంటుంది. ఇలానే కొనసాగితే.. భయపెట్టినా.. కొట్టినా మాట వినరు. పిల్లలు మొండిగా ఉంటే.. ప్రత్యక్షంగా వాళ్లే కాదు.. పరోక్షంగా తల్లిదండ్రులూ ఇబ్బందిపడాల్సి ఉంటుంది. మీ పిల్లలు మొండిగా ప్రవర్తిస్తుంటే.. ఎలా కంట్రోల్ చేయాలో ఈ స్టోరీలో చూద్దాం. అతి గారాబం వద్దు.. చాలా మంది తల్లిదండ్రులు పిల్లలు కోరిందల్లా ఇస్తూ ఉంటారు, ఏం చేసినా చూసీ చూడనట్లుగా వదిలేస్తుంటారు. అయితే ఈ అతిగారాబమే వాళ్లను మొండిగా తయారు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మీ పిల్లలకు అవసరమైన వస్తువులైతే.. స్థోమతకు తగ్గట్లు కొనివ్వండి. లేదంటే నో చెప్పడానికి వెనుకాడొద్దు. దానికి కారణం కూడా వాళ్లకు అర్థం అయ్యేట్లు చెప్పండి.

ఆ కోపం వారిపై వద్దు.. ఆఫీస్ సమస్యలు, కుటుంబ సమస్యల కారణంగా తలెత్తే ఒత్తిళ్లను పిల్లలపై చూపే పేరెంట్స్ చాలామందే ఉంటారు. దీనివల్ల పిల్లల మనసు ఎంతో నొచ్చుకుంటుంది. మీ కోపం పిల్లల మనసులో నెగటివ్ ప్రభావం చూపుతుంది. ఇది వారికి క్రమంగా మ్నొండిగా మారుస్తుంది.

కొట్టొద్దు.. పిల్లల ప్రవర్తన ఒక్కోసారి మనకు నచ్చకపోవచ్చు. అలాంటప్పుడు వారిని తిట్టో, కొట్టో మార్చుకోవచ్చనుకుంటారు చాలామంది తల్లిదండ్రులు. నిజానికి దీనివల్ల వాళ్లు మరింత మొండిగా తయారయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి మీరే ఓపిక వహించి వారికి విషయాన్ని సున్నితంగా వివరించాలి. ప్రేమగా చెప్పండి.. క్రమశిక్షణ పేరుతో ప్రతి చిన్నదానికీ పిల్లలకు పనిష్మెంట్ ఇవ్వడం మంచిది కాదు. అది వారిలో మొండితనాన్ని పెంచుతుంది. తల్లిదండ్రులేది చెప్పినా దానికి వారు వ్యతిరేకంగా ఆలోచిస్తారు. మంచి ప్రవర్తన, సమయపాలనపై అవగాహన కలిగించాలి. ప్రేమగా, మృదువుగా మాట్లాడితేనే పిల్లలు వింటారు. తప్పుఒప్పులు వివరించండి.. పిల్లల ప్రవర్తన ఒక్కోసారి మనకు నవ్వు తెప్పిస్తుంటుంది. ముఖ్యంగా వాళ్లకు తెలియక చేసిన కొన్ని తప్పులు సరిదిద్దడానికి బదులు మనం నవ్వామంటే.. వాళ్లు అదే కరెక్ట్ అనే భావనలోకి వెళ్లిపోతారు. కాబట్టి తప్పొప్పుల గురించి వారికి నెమ్మదిగా వివరించి చెప్పాలి.

# అన్‌వాంటెడ్ హెయిర్‌ని దూరం చేసే ప్యాక్







అందంగా ఉండడమంటే ఎవరికి ఇష్టముండదు చెప్పండి. స్కిన్ కేర్ అనేది చాలా ముఖ్యం. చర్మాన్ని కాపాడుకోవాలంటే మంచి పోషకాహారం తీసుకోవాలి. వయసు పెరిగే కొద్దీ చాలా మందికి కొన్ని సమస్యలు వస్తాయి. హార్మోన్ల మార్పుల కారణంగా ముఖంపై అవాంఛిత రోమాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా ఆడపిల్లల్లో ఇది చాలా ఇబ్బందిగా ఉంటుంది. వీటిని తీసుకునేందుకు లేజర్ ట్రీట్‌మెంట్ తీసుకోవడం చేస్తుంటారు. అయితే, ఇది ఖర్చుతో కూడుకున్న పని. ఎలాంటి ఖర్చులేకుండా కొన్ని టిప్స్ పాటించడం వల్ల అవాంఛిత రోమాలు దూరమవుతాయి.

ఓట్స్‌తో.. ఓట్స్ కూడా స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేస్తుంది. ఇది స్కిన్‌ని ఎక్స్‌ఫోలియేట్ చేయడంతో పాటు మురికిని తొలగిస్తుంది. పండ్లలోని అనేక భాగాలు చర్మ సంరక్షణకు చాలా ముఖ్యమైనవి. ఓట్స్ 2 టేబుల్ స్పూన్ల పరిమాణంలో తీసుకుని పొడి చేయాలి. ఇందులో అరటిపండుని గుజ్జులా చేయాలి. ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల బాగా మసాజ్ చేయాలి. ఆరిన తర్వాత క్లీన్ చేయాలి.


తెల్లసొన, బియ్యం పిండి.. కోడిగుడ్డులో తెల్లసొన, బియ్యంపిండి చర్మ సంరక్షణకు చాలా మంచిది. ఓ చిన్న గిన్నెల్లో గుడ్డుని పగులగొట్టండి. అందులో తెల్లసొన తీసి అందులోని బియ్యంపిండిని కలపండి. పేస్టులా చేసి ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల తర్వాత క్లీన్ చేయండి...

నిమ్మ.. అవాంఛిత రోమాలు దూరం చేయడంలో నిమ్మ బాగా హెల్ప్ చేస్తుంది. ముందుగా రెండు టేబుల్ స్పూన్ల చక్కెర, నిమ్మరసం బాగా కలపాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని సుమారు మూడు నిమిషాలు వేడి చేసి కొద్దిగా నీరు పోసి కలపండి. ఇది మందంగా ఉంటే మరింత నీరు పోసి వ్యాక్స్‌లా చేయండి. దీనిని గోరువెచ్చగా ఉన్నప్పుడే ముఖానికి అప్లై చేయాలి వాక్సింగ్ స్ట్రిప్స్ దానిపై పెట్టి ప్రెస్ చేసి ఒకేసారి లాగండి. ఇది జుట్టు పెరిగే దానికి అపోజిట్ డైరెక్షన్‌లో చేయండి.

బొప్పాయిపండుతో.. స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేయడంలో పపైన్ అనే ఎంజైమ్ బాగా పనిచేస్తుంది. ఇది వెంట్రుకల కుదుళ్ళని విచ్ఛిన్నం చేసి జుట్టు పెరుగుదలని ఆపుతుంది. కాబట్టి, బాగా పండిన బొప్పాయి పండు గుజ్జుని తీసుకుని అందులో కొద్దిగా పసుపు వేసి పేస్టులా చేయండి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు మసాజ్ చేయాలి. ఆ తర్వాత నీటితో క్లీన్ చేయాలి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# తినకుండా ఎక్సర్‌సైజ్ చేయాలా..



చాలా మంది ఉదయాన్నే ఖాళీ కడుపుతో వర్కౌట్ చేస్తారు. మహా అయితే నీటిని మాత్రమే తీసుకుంటారు. ఇలా చేయడం మంచిదేనా తెలుసుకోండి. వర్కౌట్ చేయడం మంచిది. కానీ, అది ఎప్పుడు చేయాలి. ఎలా చేయాలనేది తెలిసి ఉండాలి. ఉదయాన్నే ఎక్కువ మంది పరగడపున వర్కౌట్ చేస్తారు. రాత్రి నుంచి ఏం తినకుండా దాదాపు 10 నుంచి 14గంటల తర్వాత వర్కౌట్ చేస్తారు. దీనినే ఫాస్టెడ్ వర్కౌట్ అంటారు. మరికొంతమంది బ్రేక్‌ఫాస్ట్ చేసి వర్కౌట్ చేస్తారు. ఇందులో ఏది మంచిదో తెలుసుకోండి.



ఖాళీ కడుపుతో.. ఏం తినకుండా వర్కౌట్ చేస్తే బాడీలోని కొలెస్ట్రాల్ తగ్గుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ, ఇది శరీరం స్పందించే తీరుపై ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఒక్కొక్కరి శరీరం ఒక్కోలా పనిచేస్తుంది.

తినకుండా వర్కౌట్.. ఏం తినకుండా వర్కౌట్ చేసినప్పుడు ఇన్సులిన్ స్థాయిలు సాధారణంగా తక్కువగా ఉంటాయి. ఇది మీ బాడీని శక్తి కోసం నిల్వ చేసి కొవ్వుని కరిగించే ప్రయత్నం చేస్తుంది. ఇది బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తుంది. కొన్ని అధ్యయనాలు వర్కౌట్స్ ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయని సూచిస్తున్నాయి. చాలా మంది బ్రేక్‌ఫాస్ట్ చేయడం కంటే ముందుగానే ఖాళీ కడుపుతో వర్కౌట్ చేస్తే తేలిగ్గా, ఈజీగా వర్కౌట్ చేయొచ్చు అని అనుకుంటారు.

శక్తి తగ్గుతుంది.. పరగడుపున వర్కౌట్ చేస్తే కొంతమందికి శక్తి తగ్గుతుంది. ఇది వర్కౌట్ సరిగ్గా చేయకుండా అడ్డుకుంటుంది. ఖాళీ కడుపుతో చేస్తే ఎక్కువ ఎఫర్ట్‌తో చేసే వర్కౌట్స్ చేయడం కుదరదు. ఇది మీరు కూడా అనుభవించే ఉంటారు. కొద్దిగా తిని.. ఖాళీ కడుపుతో వర్కౌట్ చేయడం కొంతమందికి నచ్చొచ్చు. కొంతమందికి నచ్చకపోవచ్చు. అలాంటప్పుడు మీరు వర్కౌట్‌కి ముందు తేలికపాటి ఫుడ్ తినాలి. అవి నట్స్, గ్రెయిన్స్, ఏవైనా పండ్లు ఇలా తింటే పోషకాలు నిండి మీకు హెల్ప్ అవుతుంది. బరువు తగ్గాలను కుంటే.. మీరు బరువు తగ్గాలని వర్కౌట్ చేయాలనుకుంటే తక్కువ ఎఫెక్ట్‌తో ఉన్న వర్కౌట్ చేయండి. అదే విధంగా హైడ్రేటెడ్‌గా ఉండాలి. కాబట్టి, మీరు వర్కౌట్‌కి ముందు, చేసేటప్పుడు, తర్వాత నీరు తాగడం మంచిది.

వర్కౌట్ తర్వాత.. కండరాల బలానికి, గ్లైకోజెన్ నిల్వలు తిరిగి పొందేందుకు ప్రోటీన్, కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉన్న పోషకాహారం తీసుకోండి. బరువు తగ్గడానికి ఖాళీ కడుపుతో వర్కౌట్ చేయడం ఒక్కటే మార్గమని, ఇది మీకు ఇబ్బందిగా అనిపిస్తే హాయిగా ఏదైనా తిని వర్కౌట్ చేయడం మంచిది.

# పడుకునే ముందు వాము నీటిని తాగితే...


వాముని చాలా మంది వంటల్లో ఎక్కువగా వాడతారు. కొంతమందికి వీటిలోని గొప్ప గుణాలు తెలుసు కాబట్టి, వీటిని అనేక సమస్యల్ని దూరం చేసేందుకు వాడతారు. వీటిని రోజువారీ మన ఆహారంలో కూడా తీసుకోవచ్చు. రాత్రి పడుకునే ముందు వాముని తీసుకుంటే చాలా లాభాలు ఉన్నాయి. మరి ఎలా తీసుకోవాలి, తీసుకుంటే ఏమేం లాభాలు ఉన్నాయో పూర్తి వివరాలు తెలుసుకోండి.

పంటి నొప్పి.. అదే విధంగా వాము వాటర్ పంటి నొప్పిని తగ్గిస్తుంది. ఇందుకోసం వాము పొడిని ఆలివ్ ఆయిల్ కొద్దిగా, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే పంటి నొప్పి తగ్గడమే కాకుండా నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. దీంతో పాటు నోటి పరిశుభ్రతలో కూడా హెల్ప్ చేస్తుంది.

పీరియడ్స్ నొప్పి.. అదే విధంగా వాము నీటిని తాగడం వల్ల మహిళలకి పీరియడ్స్ టైమ్‌లో వచ్చే తిమ్మిర్లు, కడుపు నొప్పి దూరమవుతుంది. పొట్టి కడుపు కూడా చాలా వరకూ తగ్గుతుంది. కాబట్టి, ఈ వాటర్‌ని తాగడం మంచిది. బరువు తగ్గడం.. ఇలా రాత్రి పడుకునే ముందు వాము నీటిని తాగడం వల్ల బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం పొడినైనా వాడొచ్చు. లేదా వాముని డైరెక్ట్‌గా తీసుకోవచ్చు. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచండి. దీనిని ఫిల్టర్ చేసి తాగాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే బరువు కూడా తగ్గుతారు.

రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి.



రాత్రి వాముని పడుకునే ముందు తీసుకోవాలి. ఇందులో ముందుగా వాముని పొడిలా చేయాలి. తర్వాత ఆ వాముని టీ స్పూన్ కంటే కాస్త తక్కువ పరిమాణంలో గోరువెచ్చని నీటిలో కలపాలి. బాగా కలపి ఈ నీటి రాత్రి పడుకునే ముందు తాగాలి. అవసరం అనుకుంటే కొద్దిగా బెల్లం కలిపి తీసుకోవచ్చు.

# లంగ్స్ ప్రాబ్లమ్స్ రాకుండా...



ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం సందర్భంగా ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలి. ఎలాంటి సమస్యలు వస్తాయి. వీటిని ఎలా గుర్తించాలి. ఇలాంటి పూర్తి వివరాలన్నీ డా. శ్రీనివాసన్ (వి. కన్సల్టెంట్ అండ్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్, గ్లెనెగల్స్ హెల్త్ సిటీ) ఏం చెబుతున్నారో చూద్దాం. దీని వల్ల ఊపిరితిత్తులని ముందునుంచి కాపాడుకోవచ్చు.


ఊపిరితిత్తుల పనితీరు.. ఊపిరితీసుకోకుండా బ్రతకడం చాలా కష్టం. ఊపిరి పీల్చుకోవడానికి, వదులడానికి ఊపిరితిత్తులు చాలా ముఖ్యం. అయితే, కొన్ని సమస్యలు ఊపిరితిత్తుల పనితీరుకి అడ్డుపడతాయి. అవి



ఆస్తమా, టీబీ, క్షయ, అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, స్లీప్ అప్నియా, న్యూ మోనియా ఇన్‌ఫెక్షన్, శ్వాస ఆడకపోవడం, రెస్ట్ లేకపోవడం, అలసట వంటివి ఉంటాయి. చాలా సందర్భాల్లో ఇన్ఫెక్షన్ అనేది గాలితో వస్తుంది. గాలిని పీలుస్తారు. క్రమంగా ఊపిరితిత్తులపై ఎఫెక్ట్ పడి న్యూమోనియా వస్తుంది.

ఎప్పుడు సమస్య.. సమస్య రావడానికి చాలా కారణాలు ఉన్నాయి. ధూమపానం, కాలుష్యం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అన్ని దేశాల్లో ప్రజలను ప్రభావితం చేస్తాయి. అయితే, అవగాహన లేకపోవడం, సరైన లైఫ్‌స్టైల్ లేకపోవడం, వాయు కాలుష్యం, కెమికల్స్, సరిగ్గా లేని వాతావరణంలో ఉండడం, ధూమానం, వాయుకాలుష్యం , వాతావరణం మార్పుల కారణంగా ఊపిరితిత్తుల సమస్యలు వస్తాయి. వీటి నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. అవేంటో తెలుసుకోండి.

పొల్యూషన్ కంట్రోల్.. లంగ్స్ హెల్దీగా ఉండేందుకు పొల్యూషన్‌కి దూరంగా ఉండాలి. పర్యావరణం పరిశుభ్రంగా ఉంటేనే మనం, మన లంగ్స్‌ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, లంగ్స్ ద్వారా శ్వాస బాడీలోకి వెళుతుంది. ఊపిరితిత్తులు ఏం చేస్తాయంటే బయటి కాలుష్య కారకాలను ఫిల్టర్ చేసి లోపలికి పంపడం, కానీ, కొన్ని కంటికి కనిపించని కారకాలు లోపలికి వెళ్ళినప్పుడు సమస్యలు మొదలవుతాయి. ముఖ్యంగా ఫ్యాక్టరీస్ నుంచి వచ్చే కెమికల్స్ విషయంలో కొన్ని చట్టాలు ఉన్నా, వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలి.





ఇంట్లో ఏం చేయొచ్చు.. అదే విధంగా ఇంట్లోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అలర్జీ, దుమ్ము, శిలీంధ్రాలు పెరగకుండా చూసుకోవాలి. అందుకోసం ఇంటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలి. దోమలు లేకుండా చూసుకోవాలి. వీటికోసం కెమికల్స్ రాసిన లిక్విడ్స్ వాడాల్సిన అవసరం లేదు. నేచురల్‌గా దూరం చేయండి. వీటితో పాటు ఇంట్లోనూ మంచి స్మెల్ రావడం కోసం రకరకాల ఫ్రెషనర్స్, ఫ్లోర్ క్లీనింగ్ లిక్విడ్స్ వాడతారు. ఇవి కూడా నేచురల్‌వి అయితే మంచిది.

ట్రీట్‌మెంట్.. ఈ సమస్యని ముందుగానే గుర్తించాలి. ఎక్కువ రోజులు అయితే, బాడీ మొత్తం ఈ సమస్య పాకుతుంది. అందుకే ముందు నుంచే ఈ సమస్య రాకుండా చూసుకోవాలి. ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. పొగత్రాగడం తగ్గించాలి. పొగాకుకి దూరంగా ఉండాలి. హెల్దీ వెయిట్ మెంటెయిన్ చేయాలి. దీనికోసం వర్కౌట్ చేయాలి. బరువు తగ్గించాలి. బరువు పెరగడం స్లీప్ అప్నియా కు కారణమవుతుంది. ఏదైనా వర్కౌట్ చేయడం అలవాటు చేసుకోండి. కాలుష్యానికి దూరంగా ఉండండి ఇంట్లో అలర్జీలు, దుమ్ము, శిలీంధ్రాల అభివృద్ధిని తగ్గించండి. న్యూమోనియా వ్యాక్సినేషన్ తీసుకోండి. ప్రతి సంవత్సరం కూడా సెప్టెంబర్ నుండి డిసెంబర్ టైమ్‌లో కచ్చితంగా వ్యాక్సిన్స్ ఇస్తారు. నిపుణుల సలహాతో వీటిని తీసుకోవచ్చు. వీటి కారణంగా ఫ్యూచర్‌లో వచ్చే సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. కాబట్టి, ముందు నుంచి ఇలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

పొల్యూషన్ కంట్రోల్.. లంగ్స్ హెల్దీగా ఉండేందుకు పొల్యూషన్‌కి దూరంగా ఉండాలి. పర్యావరణం పరిశుభ్రంగా ఉంటేనే మనం, మన లంగ్స్‌ని కాపాడుకోవచ్చు. ఎందుకంటే, లంగ్స్ ద్వారా శ్వాస బాడీలోకి వెళ్తుంది. ఊపిరితిత్తులు ఏం చేస్తాయంటే బయటి కాలుష్య కారకాలను ఫిల్టర్ చేసి లోపలికి పంపడం, కానీ, కొన్ని కంటికి కనిపించని కారకాలు లోపలికి వెళ్ళినప్పుడు సమస్యలు మొదలవుతాయి.

# మంచి పుస్తకం ఒక మంచి స్నేహితుడి వంటిది... పుస్తక పఠనం ఒక మంచి అలవాటు

## ప్రతి ఒక్కరూ మంచి పుస్తక పఠనం వారి దైనందిన జీవితంలో భాగంగా అలవర్చుకోవాలి

## భారతీయ విద్యా భవన్ వారు ఏర్పాటు చేసిన 17వ తిరుపతి పుస్తక ప్రదర్శన భేష్: జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్





**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఫిబ్రవరి08**

మంచి పుస్తకం ఒక మంచి స్నేహితుడి వంటిదని, పుస్తక పఠనం ఒక మంచి అలవాటు అని ప్రతి ఒక్కరూ రోజూ కొంత సమయం మంచి పుస్తక పఠనానికి కేటాయించి వారి దైనందిన జీవితంలో అలవర్చుకోవాలని యువతకు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్.ఎస్ పేర్కొన్నారు.నేటి శనివారం స్థానిక ఇస్కాన్ టెంపుల్ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో వారం రోజులకు పైగా కొనసాగుతున్న 17వ తిరుపతి పుస్తక ప్రదర్శనను కలెక్టర్ దంపతులు చిన్నారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ విద్యా భవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 17వ తిరుపతి పుస్తక ప్రదర్శన ప్రజల మన్ననలు పొందుతు వారం రోజులుగా కొనసాగుతున్నదని, ఎన్నో అమూల్యమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని, తిరుపతి ప్రజలు ప్రతి ఒక్కరూ సందర్శించాలని, మంచి పుస్తకం ఒక మంచి స్నేహితుడి వంటిదని, మంచి పుస్తక పఠనం మంచి అలవాటుగా మన దైనందిన జీవితంలో భాగంగా అలవర్చుకుంటే జ్ఞానం పెంపొందుతుంది అని తెలిపారు. కలెక్టర్ దంపతులు చిన్నారితో కలిసి పుస్తక ప్రదర్శనను తిలకించి పలు పుస్తకాలను కొనుగోలు చేశారు.ఈ పుస్తక ప్రదర్శనలో వివిధ రాష్ట్రాల నుండి 70 స్టాళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఆదివారం పుస్తక ప్రదర్శన ముగియనుందని ప్రతిరోజు సాయంత్రం సంగీత సాహిత్య కార్యక్రమాలు ఏర్పాటు చేశామని భారతీయ విద్యా భవన్ డైరెక్టర్ పుస్తక ప్రదర్శన నిర్వాహకులు డాక్టర్ సత్యనారాయణ రాజు, అసోసియేట్ సెక్రటరీ దక్షిణామూర్తి కమిటీ సభ్యులు యుగంధర్ రాజు కలెక్టర్ కు వివరించారు.పలువురు సాహిత్య పుస్తక అభిమానులు కలెక్టర్ తో మాట్లాడుతూ సదరు పుస్తక ప్రదర్శన చాలా ఉపయోగకరంగా ఉన్నాయని, పుస్తక ప్రదర్శన ప్రాంగణంలో చేపట్టిన పలు సాహిత్య, సంగీత కార్యక్రమాలు సందర్శకులను ఎంతగానో అలరిస్తున్నాయని వారు తెలిపారు.



# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పబ్లిక్ గ్రీవెన్స్

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఫిబ్రవరి 8:**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య ఆధ్వర్యంలో అల్లూరు గ్రామంలో శనివారం పబ్లిక్ గ్రీవెన్స్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక ) కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగినది. ఎమ్మెల్యే తక్షణమే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో చర్చించి తప్పక పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించి ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టిగా చర్యలు చేపడతామని నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు బ్రేక్ చేయనున్న నిర్మలమ్మ

## వరుసగా ఎనిమిదోసారి..

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరో సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరో సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరాని (2025-26)కి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను రేపు నిర్మలమ్మ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. వరుసగా ఎనిమిదో సారి కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించనున్నారు. తద్వారా వరుసగా ఎనిమిదిసార్లు పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్పనున్నారు.

నిర్మలమ్మ ఇప్పటికే ఒక తాత్కాలిక బడ్జెట్, ఏడు పూర్తిస్థాయి బడ్జెట్‌లు సమర్పించిన విషయం తెలిసిందే. రేపు అంటే ఫిబ్రవరి ఒకటో తేదీన సమర్పించే బడ్జెట్ ఎనిమిదవది. ఈ బడ్జెట్‌తో వరుసగా ఎనిమిదోసారి బడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక మంత్రిగా నిర్మలమ్మ రికార్డు సృష్టించనున్నారు. ఈ బడ్జెట్‌తో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ 10 బడ్జెట్‌ల రికార్డుకు నిర్మలమ్మ చేరువకానున్నారు. మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ 1959-1964 మధ్య ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో మొత్తం 6 బడ్జెట్‌లు, 1967-69 మధ్య 4 బడ్జెట్‌లు సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి చిదంబరం 9 బడ్జెట్‌లు, ప్రణబ్ ముఖర్జీ 8 బడ్జెట్‌లను సమర్పించారు. అయితే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో వరుసగా ఎనిమిది బడ్జెట్‌లను ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించబోతున్నారు. అంతేకాదు మోదీ హయాంలో అత్యధిక బడ్జెట్‌లను సమర్పించిన మంత్రిగా కూడా నిలవనున్నారు. 2019లో నరేంద్రమోదీ సారథ్యంలో రెండో దఫా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకూ వరుసగా ఐదు పూర్తి స్థాయి బడ్జెట్లను కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. గతేడాది సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తాత్కాలిక బడ్జెట్ పార్లమెంటుకు సమర్పించారు. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల అనంతరం 2024-25కి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వరుసగా ఏడవ సారి బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించారు. ఇప్పుడు ఎనిమిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డు నెలకొల్పనున్నారు. కాగా, మోదీ తొలి విడుత మంత్రి వర్గంలో (2014) పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు. 2017లో కీలకమైన రక్షణ శాఖ బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత 2019లో రెండోసారి ప్రధాని మోదీ ఎన్నికైన తర్వాత ఏర్పాటైన కేంద్ర మంత్రి వర్గంలోనూ చోటు దక్కించుకున్న నిర్మలా సీతారామన్‌కు అత్యంత కీలకమైన ఆర్థికశాఖను అప్పగించారు నరేంద్రమోదీ. నాటి నుంచి దేశీయ ఆర్థిక రంగంలో మలి విడుత ఆర్థిక సంస్కరణలను పరుగులెత్తించారు. కేంద్ర మంత్రివర్గంలో మూడోసారి వరుసగా చోటు దక్కించుకున్న ఏకైక మహిళా నాయకురాలిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్పారు.



**మోదీ హయాంలో అత్యధిక బడ్జెట్‌లను సమర్పించిన మంత్రిగా కూడా నిలవనున్నారు. 2019లో నరేంద్రమోదీ సారథ్యంలో రెండో దఫా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకూ వరుసగా ఐదు పూర్తి స్థాయి బడ్జెట్లను కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు.**

# పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే..

పార్లమెంట్‌లో బడ్జెట్ సమర్పించడానికి ముందు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను 2024-25) కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఉభయసభల్లో ప్రవేశపెట్టారు.

కేంద్ర బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. కేంద్రంలో ఎన్డీయే సర్కార్ మూడోసారి సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతోంది. శనివారం ప్రస్తుత ఆర్థిక సంవత్సర (2025-26) బడ్జెట్‌ను సమర్పించనుంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్‌లో బడ్జెట్ సమర్పించడానికి ముందు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను 2024-25) కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఉభయసభల్లో ప్రవేశపెట్టారు. ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం అనంతరం ఆమె ఆర్థిక సర్వేను పార్లమెంట్‌కు సమర్పించారు.

గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఆర్థిక సర్వే. ఏటా దీని ఆధారంగానే కేంద్ర బడ్జెట్ రూపకల్పన ఉంటుంది. ఆర్థిక మంత్రిత్వశాఖ రూపొందించే ఈ సర్వే రానున్న రోజుల్లో దేశం ముందున్న సవాళ్లు, వాటిని ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యలను ముందుగానే అంచనా వేసి పలు సూచనలను చేస్తుంది.

దేశ ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా ఉందనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. కేవలం దేశ ఆర్థిక పరిస్థితులను తెలియజేయడమే కాకుండా.. ప్రధాన రంగాలైన వ్యవసాయం, పారిశ్రామికోత్పత్తి, మౌలిక సదుపాయాలు, ఎగుమతి దిగుమతులు, విదేశీ మారక నిల్వలు, నగదు చలామణి, ఉద్యోగాలు, ధరల పెరుగుదల వంటి అంశాలను కూడా వివరిస్తుంది. ప్రభుత్వ విధాన నిర్ణయాలు, వాటివల్ల కలుగుతున్న ఫలితాలను కూడా విశ్లేషిస్తుంది. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. 1950-51 నుంచి యూనియన్ బడ్జెట్ తోపాటు ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశ పెట్టే వారు. అయితే, 1960వ దశకం నుంచి కేంద్ర బడ్జెట్ సమర్పించడానికి ఒక రోజు ముందు ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశ పెడుతున్నారు.



# పద్దుకు వేళాయెరా..

మరికొద్ది గంటల్లో కేంద్ర బడ్జెట్ ఆవిష్కృతం కానున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను పార్లమెంట్‌లో శనివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. ఎప్పట్లాగే ఈసారీ సమాజంలోని ఆయా వర్గాలు, ముఖ్యంగా మధ్యతరగతి ప్రజానీకం, సగటు ఉద్యోగులు పద్దుపై బోలెడు ఆశలు, అంచనాలు పెట్టుకున్నారు. ప్రధానంగా వ్యక్తిగత ఆదాయ పన్నుకు సంబంధించి ఊరటనివ్వాలని పెద్ద ఎత్తున కోరుతున్నారు. మరి వాటిని మోదీ సర్కారు ఏ మేరకు నెరవేరుస్తుందో చూడాలి.

ఇక రాబో యే బడ్జెట్‌పైనున్న టాప్-10 అంచనాలివే..

### ఐటీ శ్లాబులు-రేట్లు

కొత్త, పాత వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ) విధానాల్లో శ్లాబులు, రేట్లను మార్చాలని ట్యాక్స్‌పేయర్స్ కోరుకుంటున్నారు. అయితే ఐదేండ్ల కిందట కొత్త ఆదాయ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన మోదీ సర్కారు.. అప్పట్నుంచి పాత ఆదాయ పన్ను విధానం జోలికే వెళ్లడం లేదు. కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చడానికే ప్రతీ బడ్జెట్‌లో సవరణలు చేస్తూ వస్తున్నది. దీంతో ఈసారి కొత్తదానిలో వార్షిక ఆదాయం రూ.20 లక్షలు, అంతకుమించి ఉంటేనే 30 శాతం పన్ను వేయాలన్న డిమాండ్లు భారీగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రూ.15 లక్షలు దాటితే 30 శాతం పన్ను పడుతున్నది. అలాగే రూ.12-15 లక్షల శ్లాబుపై వర్తిస్తున్న 20 శాతం పన్నును 15 శాతానికి కుదించి.. కొత్తగా రూ.10-15 లక్షల శ్లాబును తీసుకురావాలని కోరుతున్నారు.

### స్టాండర్డ్ డిడక్షన్

కొత్త ఆదాయ పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను లక్ష రూపాయలకు పెంచాలని పన్ను చెల్లింపుదారులు కోరుతున్నారు. పెంచితే మరింత మంది ట్యాక్స్‌పేయర్స్ కొత్త విధానంలోకి వచ్చే వీలుందని నిపుణులూ చెప్తున్నారు. ఇక కిందటి బడ్జెట్‌లో రూ.50వేల నుంచి రూ.75వేలకు పెంచిన విషయం తెలిసిందే. మరోవైపు పాత పన్ను విధానంలోనూ స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75వేలకు పెంచాలన్న డిమాండ్లు వస్తున్నాయి.

### పన్ను మినహాయింపు

కొత్త ఆదాయ పన్ను విధానంలో ఇప్పుడు వార్షిక ఆదాయం రూ.3 లక్షలదాకా ఉంటే ఎలాంటి పన్ను లేదు. అయితే దీన్ని రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక పాత ఆదాయ పన్ను విధానంలోనూ ఈ పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుతమున్న రూ.2.5 లక్షల నుంచి 3 లక్షలకు పెంచాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

### ఆదాయ పన్ను రిబేటు

ప్రస్తుతం వ్యక్తిగతంగా పన్ను సహిత ఆదాయం ఏటా రూ.7 లక్షలదాకానే ఉంటే పూర్తిగా ట్యాక్స్ రిబేటుకు వీలుంటున్నది. అయితే దీన్ని ఈసారి బడ్జెట్‌లో రూ.10 లక్షలకు పెంచాలని ట్యాక్స్‌పేయర్స్ కోరుతున్నారు. కొత్త ఆదాయ పన్ను విధానంలో రావాలని కోరుతున్న ఈ మార్పుతో మధ్యతరగతి వర్గాలకు పెద్ద ఊరట లభిస్తుందని చెప్తున్నారు. వినిమయ శక్తి కూడా పెరిగి మార్కెట్‌కు కొత్త ఉత్సాహం వస్తుందనీ నిపుణులు పేర్కొంటున్నారు.

### సెక్షన్ 80సీ

కొత్త ఆదాయ పన్ను విధానంలోనూ పొదుపు, పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ ప్రయోజనాలను తేవాలని పలువురు ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. ప్రస్తుతం పాత ఆదాయ పన్ను విధానంలో సెక్షన్ 80సీ కింద ఏటా గరిష్ఠంగా రూ.1.5 లక్షలదాకా పన్ను మినహాయింపులను ట్యాక్స్‌పేయర్స్ క్లెయిం చేసుకోవచ్చన్న సంగతి విదితమే. ఇదిలావుంటే దీన్ని రూ.2 లక్షలకు పెంచాలని పాత ఆదాయ పన్నును ఎంచుకొంటున్నవారూ డిమాండ్ చేస్తున్నారు.

### ఎన్‌పీఎస్‌కు ప్రోత్సాహకాలు

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)ను మరింత మంది ఎంచుకొనేలా ఈ బడ్జెట్‌లో పలు నిర్ణయాలు, ప్రోత్సాహకాలు ఉండొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి పూర్తిగా పన్ను మినహాయింపును కల్పించవచ్చని, పాత ఆదాయ పన్ను విధానంలో ఉన్నట్టుగానే.. కొత్త ఆదాయ పన్ను విధానంలోనూ ఎన్‌పీఎస్‌కు రూ.50వేలదాకా అదనపు పన్ను ప్రయోజనాలను కల్పించవచ్చని చెప్తున్నారు.

### హెచ్‌ఆర్‌ఏ ప్రయోజనాలు

మెట్రోపాలిటన్ ప్రాంతాలకుతోడు ద్వితీయ శ్రేణి నగరాల్లో ఉంటున్నవారికీ హౌజ్ రెంట్ అలవెన్స్ (హెచ్‌ఆర్‌ఏ) ప్రయోజనాలు అందేలా ఈసారి బడ్జెట్‌లో చర్యలుంటాయని అంచనా. బేసిక్ సాలరీలో 40 శాతానికి బదులుగా 50 శాతానికి హెచ్‌ఆర్‌ఏ మినహాయింపుల్ని పెంచవచ్చని చెప్తున్నారు.

### సెక్షన్ 80డీ

పెరిగిన ఖర్చుల దృష్ట్యా ఆరోగ్య బీమా ప్రీమియంలూ పెరిగిపోతున్నాయి. సమగ్ర కవరేజీ కోసం మరింత ఖర్చు చేయాల్సిన పరిస్థితి పాలసీదారులకు వచ్చింది. దీంతో కొత్త ఆదాయ పన్ను విధానంలో ఆరోగ్య బీమా కోసం చేసే ప్రీమియం చెల్లింపులపై ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 80డీ కింద ఉండే ప్రయోజనాలను వర్తింపజేయాలని కోరుతున్నారు.

### సెక్షన్ 80జీ/80టీటీఏ

స్వచ్ఛంధ సంస్థలకు విరాళాలు పెరిగేలా, బ్యాంకుల్లో పొదుపును ప్రోత్సహించేలా ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 80జీ/సెక్షన్ 80టీటీఏ ప్రయోజనాలను కొత్త ఆదాయ పన్ను విధానంలోనూ అమలుపర్చవచ్చని అంచనా.

### గృహ రుణగ్రహీతల కోసం..

నిర్మాణ రంగానికి ఊతమిచ్చేలా స్థిరాస్తి కొనుగోలుదారులకు వివిధ రకాల పన్ను ప్రయోజనాలను బడ్జెట్‌లో ప్రకటిస్తారని అంచనాలున్నాయి. ఇందులో భాగంగానే గృహ రుణగ్రహీతలకు అసలు, వడ్డీ చెల్లింపులపై పన్ను మినహాయింపులను పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి.రూ.2 లక్షలదాకా పన్ను ప్రయోజనాలను ట్యాక్స్‌పే యర్స్ క్లెయిం చేసుకోవచ్చు. అయితే దీన్ని రూ.3 లక్షలకు పెంచవచ్చని అంటున్నారు. అలాగే ఆదాయ పన్ను రిటర్ను (ఐటీఆర్)ల ప్రక్రియను సులభతరం చేయవచ్చని కూడా చెప్తున్నారు.

# మహా కుంభమేళాలో 100 అడుగుల భారీ సర్పం..



ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13న ప్రారంభమైన కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. 18 రోజుల్లోనే దాదాపు 28 కోట్ల మంది స్నానాలు చేసినట్టు నివేదికలు చెబుతున్నాయి. అయితే, మౌని అమావాస్య సందర్భంగా తొక్కిసలాటలో దాదాపు 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. కోట్లాది మంది భక్తులు ఒకేసారి తరలిరావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇదే సమయంలో కుంభమేళాకు సంబంధించిన పలు ఫోటోలు, వీడియోలతో తప్పుడు ప్రచారాలు కూడా చేస్తున్నారు.

ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. జనవరి 29న మౌని అమావాస్య రోజున పుణ్యస్నానాలు ఆచరించడానికి దాదాపు 8 కోట్ల మంది తరలివచ్చారు. దీనికి అనుగుణంగా గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమం వద్ద 'అమృత స్నాన్' కోసం ఏర్పాట్లు చేశారు. ఇక, యాత్రికుల రాకపోకలను సజావుగా సాగించేందుకు రైల్వే కూడా అదనంగా 190 ప్రత్యేక రైళ్లు నడపింది. ప్రయాగ్‌రాజ్ నుంచి ప్రతి నాలుగు నిమిషాలకు రైళ్లు అందుబాటులో తీసుకొచ్చింది భారతీయ రైల్వే.

పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు కూడా కుంభమేళాలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం కూడా భద్రతను భారీగా పెంచింది. ఏఐ సాంకేతికతతో పనిచేసే సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లను పెద్ద ఎత్తున మోహరించింది. మహాకుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా ప్రకటించారు. స్థానికులు ఫోర్ వీలర్స్ వాడొద్దని, దీనికి బదులుగా ద్విచక్ర వాహనాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే యాత్రికుల రాకపోకలను సులభతరం చేయడానికి నడకకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

కాగా, కొందరు భక్తులు కుంభమేళాలో స్నానం చేస్తూ ఉండగా వెనుక ఓ పెద్ద పాము నీటిలో నుంచి లేచినట్లుగా ఓ వీడియో వైరల్ అవుతోంది. కుంభమేళాలో 100 అడుగుల పొడవైన పాము కనిపించిందంటూ వైరల్ అవుతోన్న ఈ వీడియోను లక్ష మందికి పైగా లైక్ చేశారు. వైరల్ అవుతున్న వీడియోలో నిజం లేదని తెలుగు పోస్ట్ తేల్చింది. 100 అడుగుల భారీ సర్పం కుంభమేళాలో కనిపిం చిందంటూ జరుగుతున్న ప్రచారం నిజం కాదు.

తెలుగు పోస్ట్ టీమ్ సంబంధిత కీవర్డ్స్‌తో గూగుల్‌లో సెర్చ్ చేయగా భారీ సర్పం కనిపించినట్లు ఎలాంటి వార్తా

కథనాలు లభించలేదు. అంత భారీ పాము కుంభమేళాలో కనిపించి ఉంటే తప్పకుండా వార్తల్లో వచ్చి ఉండేది. ఇదే తరహాలో పలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.. భారీ పాము నీళ్లలో కనిపిస్తూ ఉన్నా కూడా అక్కడే ఉన్న ప్రజలు ఏ మాత్రం ఆందోళన చెందకుండా ఉండడం వీడిలో చూడొచ్చు. అక్కడి వ్యక్తుల్లో హావభావాల్లో ఎలాంటి తేడాలు కనిపించలేదని వీడియోను నిశితంగా పరిశీలిస్తే అర్థం అవుతోంది. భారీ సర్పం కనిపించిందనే అంశంపై విశ్వసనీయ నివేదికలు లేకపోవడం వీడియో నకిలీదని నిర్ధారణకు వచ్చాం. వైరల్ వీడియోకు సంబంధించి సరైన ఆధారాలు లభించకపోవడం, వీడియోలో పలు లోపాలు ఉండటం మహాకుంభమేళా వద్ద భారీ పాము కనిపించిందనే వాదనల్లో నిజం లేదు. వీడియో ఖచ్చితంగా ఏఐ సృష్టి అనే అనుమానాలకు బలం చేకూర్చుతుంది.

# అదరగొట్టిన ఎస్బీఐ.. భారీగా పెరిగిన లాభాలు..

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్యూ3 ఫలితాల్ని ప్రకటించింది. నికర లాభం ఏకంగా 84 శాతానికిపైగా పెరిగింది. ఆదాయం కూడా పెరిగింది. అయితే ఇదే సమయంలో ఎస్బీఐ మంచి ఫలితాలు నమోదు చేసినప్పటికీ.. స్టాక్ ధర మాత్రం పడిపోయింది. గత కొద్ది రోజులుగా కూడా ఈ షేర్ ధర పతనమైంది.

దేశంలోని దిగ్గజ కంపెనీలు వరుసగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికం ఫలితాల్ని ప్రకటిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. తొలుత టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ కంపెనీలు ఫలితాల్ని వెల్లడించగా.. తర్వాత బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు ఉంది. మరోవైపు టాక్స్ తర్వాత లాభం రూ. 16,891 కోట్లుగా వచ్చింది. ఇక్కడ అంచనాల్ని తప్పినట్లు తెలుస్తోంది. ఇక బ్యాంకు.. ఉద్యోగులపై వెచ్చించే ఖర్చులు 17 శాతం తగ్గి రూ. 16,074 కోట్లకు చేరింది. ఎస్బీఐ డొమెస్టిక్ లోన్స్ 14.06 శాతం మేర పెరిగాయి. ఏడాది కిందటి నుంచి పోలిస్తే ఇలా ఉండగా.. కిందటి త్రైమాసికం అంటే జులై- సెప్టెంబర్ త్రైమాసికం ఫలితాలతో చూస్తే లాభం 8 శాతం తగ్గడం గమనార్హం. ఇక సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ మొత్తం ఆదాయం 10 శాతం పెరిగి రూ. 1.17 లక్షల కోట్లుగా ఉంది.

ఎస్బీఐ ఈ సమయంలో మంచి ఫలితాలే నమోదు చేసినప్పటికీ.. మరోవైపు స్టాక్ నెగెటివ్‌లో ట్రేడవుతోంది. కిందటి




కూడా ఫలితాల్ని వెల్లడించాయి. తాజాగా దేశంలోని ప్రభుత్వ రంగానికి చెందిన అతిపెద్ద బ్యాంక్.. ఎస్బీఐ కూడా అక్టోబర్-డిసెంబర్ క్వార్టర్ ఫలితాల్ని విడుదల చేసింది. క్యూ3లో ఈ బ్యాంకు నికర లాభం ఏకంగా 84.32 శాతం పెరిగి రూ. 16,891 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఈ సమయంలో లాభం కేవలం రూ. 9,164 కోట్లుగానే ఉండేది. దీంతో ఈసారి భారీగా పెరిగిందని చెప్పొచ్చు. ఈ లాభం.. అంచనాల్ని మించింది.

ఇక సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 4 శాతం పెరిగి రూ. 41,446 కోట్లుగా వచ్చింది. ఏడాది కిందట ఇదే సమయంలో వడ్డీ ఆదాయం రూ. 39,816 కోట్లుగా సెషన్లో రూ. 766.05 వద్ద ముగిసిన స్టాక్.. ఇవాళ ఆరంభంలో స్వల్ప లాభాల్లోనే ట్రేడయినప్పటికీ తర్వాత మార్కెట్లు నష్టపోతున్న క్రమంలో.. మరోవైపు ఫలితాల నేపథ్యంలో ఈ స్టాక్ పడిపోతూ వచ్చింది. ప్రస్తుతం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఎస్బీఐ షేర్ ధర 1.75 శాతం నష్టంతో రూ. 752.65 వద్ద ఉంది. ఇంట్రాడేలో రూ. 751.05 వద్ద కనిష్టాన్ని నమోదు చేసింది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 912 గా ఉంది. బ్యాంక్ మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 6.72 లక్షల కోట్లుగా ఉంది. ఈ బ్యాంక్ స్టాక్.. గత5 రోజులు, నెల, 6 నెలల సమయంలో చూస్తే ప్రతికూల ఫలితాల్నే అందిస్తోంది. ఏడాదిలో మాత్రం 15 శాతం పెరగ్గా.. ఐదేళ్లలో చూస్తే 130 శాతానికిపైగా పుంజుకుంది.



# బడ్జెట్ తర్వాత కూడా..
## సుకన్య వంటి పథకాల్లో పెట్టుబడి పెట్టాలా?

2025: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ 2025లో ఆదాయపు పన్నులకు సంబంధించి సంచలన నిర్ణయం తీసుకుంది. రూ. 12 లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించింది. దీంతో కొత్త పన్ను విధానంలోకి మారతారు. యూనియన్ బడ్జెట్ 2025లో కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చారు. రూ. 12 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించారు. ఈ నిర్ణయం మరింత మంది ట్యాక్స్ పేయర్లు పాత పన్ను విధానం నుంచి కొత్త పన్ను విధానంలోకి మారేందుకు ప్రోత్సహిస్తుంది. అయితే, పాత పన్ను విధానంలో ఉంటే వివిధ పన్ను మినహాయింపులు, డిడక్షన్లు కొత్త విధానంలో ఉండవు. అయినప్పటికీ రూ. 12 లక్షల వరకు రిబేట్, స్టాండర్డ్ డిడక్షన్ కల్పించడం గమనార్హం. దీంతో 97 శాతం మంది ట్యాక్స్ పేయర్లు కొత్త విధానంలోకి మారే అవకాశం ఉందని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ ఇటీవలే వెల్లడించారు. సాధారణంగా సెక్షన్ 80సీ ద్వారా పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్, సుకన్య సమృద్ధి యోజన, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం వంటి పెట్టుబడులపై రూ. 1.50 లక్షల వరకు పన్ను మినహాయింపు ఉంటుంది. అలాగే సెక్షన్ 80డీ ద్వారా ఆరోగ్య బీమాపై గరిష్ఠంగా రూ. 50 లక్షల మినహాయింపు ఉంటుంది. సెక్షన్ 80సీసీసీ ద్వారా పెన్షన్ ఫండ్ కంట్రిబ్యూషన్‌పై ట్యాక్స్ డిడక్షన్స్ ఉంటాయి. హెమ్ లోన్ వడ్డీ, హెచ్‌ఆర్ఏ మినహాయింపులు వంటివి పాత పన్ను విధానంలో ఉంటాయి. కానీ, కొత్త పన్ను విధానంలో ఇవేవీ ఉండవు. చిన్న మొత్తాల పొదుపు పథకాలైన పీపీఎఫ్, ఎన్ఎస్‌సీ, ఈఎల్ఎస్ఎస్, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తున్న ట్యాక్స్ పేయర్లకు ఎలాంటి ప్రోత్సాహకాలు కల్పించే పాత పన్ను విధానంలో కేంద్రం ఎలాంటి మార్పులు చేయలేదు. ఈ స్కీమ్స్ అన్నీ సెక్షన్ 80సీ కిందకు వస్తాయి. రూ. 1.50 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. 2020లో కొత్త పన్ను విధానం ప్రవేశపెట్టినప్పటి నుంచి చూసుకుంటే పాత విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. కానీ, కొత్త విధానంలోకి మారిన వారికి ప్రతి ఏడాది భారీ ఊరట కల్పిస్తున్నారు. పన్ను శ్లాబుల్లో మార్పులు, ట్యాక్స్ మినహాయింపుల పెంపు వంటివి ఇస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో బడ్జెట్ 2025 తర్వాత కూడా చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పెట్టుబడులు కొనసాగించాలా? వద్దా? అనే విషయంపై చాలా మంది ట్యాక్స్ పేయర్లు అయోమయంలో పడ్డారు. చాలా మంది కొత్త పన్ను విధానంలోకి మారిన తర్వాత పెట్టుబడులు పెట్టడం మానేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయంపై ఆర్థిక నిపుణులు పలు విషయాలు వెల్లడించారు. ట్యాక్స్ సేవింగ్ ప్రయోజనాలు లేనప్పటికీ ఆయా పథకాల్లో పెట్టుబడులు కొనసాగించాలని చెబుతున్నారు. ఈ పొదుపు పథకాలను ఎంచుకోవడం కేవలం పన్ను ఆదా కోసం మాత్రమే ఉండకూడదంటు న్నారు. పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలు ఇప్పటికీ సురక్షితమైన, స్థిరమైన రిటర్నులు అందిస్తాయని గుర్తు చేశారు.

బడ్జెట్ తర్వాత ట్యాక్స్ పేయర్లకు తమ పెట్టుబడి నిర్ణయాలపై మరింత సౌలభ్యం ఏర్పడిందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. ట్యాక్సే సేవింగ్ పథకాలే కాకుండా ఇతర పొదుపు పథకాలను ఎంచుకునేందుకు అవకాశం లభించిందని, తమ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడి పథకాలను ఎంచుకోవచ్చంటున్నారు. దీంతో ట్యాక్స్ సేవింగ్ స్కీమ్స్ ఈఎల్ఎస్ఎస్ వంటి మూడేళ్ల లాకిన్ పీరియడ్ లేదా 15 ఏళ్ల లాకిన్ పీరియడ్ ఉన్న పీపీఎఫ్ కాకుండా ఇతర పథకాలనూ ఎంచుకోవచ్చని చెబుతున్నారు. ఏదైనా ట్యాక్స్ బెనిఫిట్స్ కోసమే ఆలోచించకూడదని, ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుడులను కొనసాగించా లంటున్నారు.

## నైపుణ్యం, వికేంద్రీకరణ, వ్యాపార సామర్థ్యాల
# పెంపుపై దృష్టి పెట్టండి

- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్
- ఘనంగా మూవ్ ఇన్ సింక్ జీసీసీ కాన్‌క్లేవ్ 2025




**హైదరాబాద్,** నైపుణ్యం, వికేంద్రీకరణ, వ్యాపార సామర్థ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్యం (ఐ అండ్ సీ), సమా చార సాంకేతికత (ఐటీ) విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల (జీసీసీ) వృద్ధి కోసం ప్రభుత్వంతో వ్యాపార ప్రముఖులు చర్చించేందుకు హైదరాబాద్‌లోని షెరటన్ హోటల్‌లో మూవ్ ఇన్ సింక్ జీసీసీ కాన్‌క్లేవ్ 2025 నిర్వహించారు. ఈ కాన్‌క్లేవ్ కు అధ్యక్షత వహించిన జయేశ్ మాట్లాడుతూ గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు ఆర్థిక వృద్ధికి మూలమ న్నారు. ఇవి మా ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైన వృద్ధి శక్తిగా మారాయన్నారు. ఇటీవల బడ్జెట్‌లో జాతీయ స్థాయిలో దీనిపై ఒక విధానం అమలు చేయను న్నట్లు వెల్లడించామన్నారు. హైదరాబాద్ అన్ని వృద్ధి ప్రమాణాలలో దేశంలో అగ్రస్థానంలో ఉందన్నారు. దీనికి గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల సహకారం ఎంతో ఉందని చెప్పారు. వికేంద్రీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామ న్నారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన టైర్-2 సిటీల పాలసీ ద్వారా హైదరాబాద్ వెలుపల కంపెనీలు ఏర్పాటు చేస్తే ప్రోత్సాహ కాలు అందిస్తున్నట్టు తెలిపారు. తూర్పు హైదరాబాద్‌లోని మేడ్చల్, దక్షిణ హైదరాబా ద్‌లోని మల్లంపేట ప్రాంతాలను ప్రస్తా విస్తూ..ఈ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిం చారు. వ్యాపార సంస్థలు తమ ఉద్యోగులను ఈ ప్రాంతాల్లో ప్రణాళికబద్ధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మూవ్ ఇన్ సింక్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో దీపేశ్ అగర్వాల్ మాట్లాడుతూ 2030 నాటికి భారతీయ గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల మార్కెట్ 100 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్నారు. ఇప్పటికే 30 శాతం పైగా గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు ఇతర నగరాల కంటే హైదరాబా ద్‌ను ప్రాధాన్యతగా ఎంచుకున్నాయని తెలిపారు. హ్యూమనైజ్ వ్యవస్థాపకుడు, సీఈవో జగదీష్ మిత్ర మాట్లాడుతూ 2030 నాటికి 2,400 గ్లోబల్ కెపాసిటీ సెంటర్లకు భారతదేశం ఆతిథ్యం ఇవ్వనున్నదని తెలిపా రు. ఇప్పటికే గ్లోబల్ కెపాసిటీ సెంటర్లకు ముఖ్యమైన ఇన్నోవేషన్ హబ్‌గా మారింద న్నారు. హ్యూమనైజ్ సహా వ్యవస్థాపకుడు, సీఈవో జగదీష్ మిత్ర, లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ ఇండియా సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ శిరీషా ఓరుగంటి మధ్య ఫైర్‌సైడ్ చాట్ జరిగింది. భారతదేశం లోని వ్యాపారా లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజె న్స్ పాత్రపై చర్చించారు. ఈ చర్చలో ఎవర్నార్త్ హెల్త్ సర్వీసెస్ ఇండియా మేనేజిం గ్ డైరెక్టర్ అశోక్ వెంకటాచలం, జీసీసీ సైట్ లీడర్, కెన్వ్యూ సొల్యూషన్స్ ఇండియా జీసీసీ వీపీ, మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ పునేయాని, కార్లైన్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా ప్రకాశ్ దేవరకొండ, గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ వీపీ, మేనేజింగ్ డైరెక్టర్ హరికృష్ణ వర్మ నడింపల్లి, హ్యూమ నైజ్ సహ వ్యవస్థాపకుడు రాజారాయ్ పాల్గొన్నారు.

# పనామా కాలువపై అమెరికాకు రాయితీ అంతా ఉత్తదే..

పనామా కాలువలో ప్రయాణించే అమెరికా నౌకలకు ఆ దేశం ఎలాంటి ఫీజు తీసుకోవడం లేదని చెబుతూ అగ్రరాజ్యం అమెరికా విదేశాంగ మంత్రి తాజాగా పోస్ట్ పెట్టిన విషయం అందరికీ తెలిసిందే. అయితే అదేమీ లేదని.. తాను అమెరికాకు ఎలాంటి రాయితీ కల్పించలేదంటూ తాజాగా పనామా కెనాల్ అథారిటీ సోషల్ మీడియా వేదికగా క్లారిటీ ఇచ్చింది. ముఖ్యంగా టోల్ వ్యవస్థను బలోపేతం చేయడం, మార్పులు వంటివి తమ పరిధిలోకే వస్తాయని.. ఇప్పటి వరకు తాము ఎలాంటి సవరణలు చేయలేదంటూ షాక్ ఇచ్చింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అగ్రరాజ్యం అమెరికాకు చెందిన యుద్ధ నౌకలు.. పనామా కాలువపై నుంచి ప్రయాణిస్తే ఎలాంటి ఫీజును తీసుకోమని ఆ దేశం చెప్పిందంటూ యూఎస్ తాజాగా ప్రకటించింది. ముఖ్యంగా అమెరికా రక్షణ మంత్రి హెగ్సే ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా తెలుపగా.. ఇదంతా నిజమేనంటూ అమెరికా విదేశాంగ కూడా ధ్రువీకరించింది. కానీ దీనిపై తాజాగా పనామా కెనాల్ అథారిటీ స్పందించింది. అలాంటిదేమీ లేదని.. తామేమీ అమెరికాకు రాయితీ కల్పించలేదని స్పష్టం



చేసింది. ముఖ్యంగా టోల్ వ్యవస్థను బలోపేతం చేయడం, మార్పులు వంటివి తమ పరిధిలోకే వస్తాయని.. ఇప్పటి వరకు తాము ఎలాంటి సవరణలు చేయలేదంటూ షాక్ ఇచ్చింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికా రక్షణ మంత్రి హెగ్సే ఎక్స్ వేదికగా పోస్ట్ చేస్తూ మరీ.. అమెరికా యుద్ధ నౌకలు పనామా కెనాల్‌పై ప్రయాణిస్తే ఎలాంటి ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని వివరించింది. ఇందుకు ఆ దేశం కూడా ఒప్పుకుందని వెల్లడించింది. ఇది నిజమేనంటూ అమెరికా విదేశాంగ శాఖ కూడా క్లారిటీ ఇవ్వగా.. అంతా నిజమేనని భావించారు. కానీ తాజాగా ఇదంతా అబద్ధం అని.. పనామా కెనాల్ అథారిటీ తేల్చి చెప్పింది. పనామా అమెరికాతో ఎలాంటి ఒప్పందమూ చేసుకోలేదని వివరించింది.

ముఖ్యంగా పనామా కెనాల్ నిర్వహణ బాధ్యత తమవద్దే ఉంటుందని.. టోల్ వ్యవస్థను బలోపేతం చేయడం, మార్పులు వంటివన్ని తమ పరిధిలోకే వస్తాయని వెల్లడించింది. ఇప్పటి వరకు తాము పనామా కాలువకు సంబంధించిన ఎలాంటి సవరణలు చేయలేదని.. ముఖ్యంగా యూఎస్‌కు ఎలాంటి రాయితీ కల్పించలేదని ప్రకటించింది. దీంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. అసలు అమెరికా ఇలా ఎందుకు చెప్పిందని ఆలోచిస్తున్నారు.

ప్రపంచ వాణిజ్యానికి ఎంతో కీలకం అయిన ఈ జల మార్గాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు ఎన్నో ఏళ్లుగా కలలు కంటున్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడే ఈ విషయాన్ని తెలిపిన అతడు.. మరోసారి అధికారం చేతిలోకి రావడంతో కలను సాధించుకోవాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు. మొత్తం 51 మైళ్లు (82 కిలో మీటర్లు) కల్గిన ఈ పనామా కాలువ అట్లాంటిక్-పసిఫిక్ సముద్రాల మధ్య దూరాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

అయితే ఈవారంలోనే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో లాటిన్ అమెరిగా దేశాల్లో పర్యటించబోతున్నారు. ఈ సందర్భం గానే కెనాల్‌పై చైనా నియంత్రణల్లో తక్షణమే మార్పులు తీసుకు రావాలని ఒత్తిడి చేయబో తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఆ దేశం చర్యలు తీసుకోకపోతే తామే ఏదో ఒకటి చేయాల్సి ఉంటుందని కూడా అమెరికా భావిస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే రూబియో పనామా అధ్యక్షుడు జాస్‌రౌల్‌తో పాటు కాలువ నిర్వాహకుడు రికార్టే వాస్క్వేజ్ మోరేల్స్‌ను కలిశారు.

# అమెరికాలో కోడిగుడ్ల కొరత..

సాధారణంగా కోళ్లను దొంగిలించే వాళ్లను చూస్తూనే ఉంటాం. అయితే ఇప్పుడు అమెరికాలో మాత్రం కోడి గుడ్లను దొంగతనం చేశారు. అది కూడా ఒకటో రెండో గుడ్లు కాదు.. ఏకంగా లక్ష గుడ్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకుపోయారు. వినడానికి చాలా ఫన్నీగా ఉన్నా.. ఈ ఘటన నిజంగానే జరిగింది. ప్రస్తుతం అమెరికాలో గుడ్ల కొరత అక్కడి వారిని వేధిస్తుండగా.. కొందరు దాన్ని ఆసరాగా చేసుకుని.. లక్ష గుడ్లు చోరీ చేయడం తీవ్ర దుమారానికి కారణం అవుతోంది. అసలు అమెరికాలో గుడ్ల కొరత ఎందుకు వచ్చింది. ఈ దొంగతనం ఎలా జరిగింది అనేది ఈ స్టోరీలో చూద్దాం.

అమెరికాలో ప్రస్తుతం కోడి గుడ్ల కొరత నెలకొంది. కోడి గుడ్లను కొనుగోలు చేసేందుకు అమెరికన్లు భారీగా ఎగబడుతున్నారు. దీంతో కోడి గుడ్ల ధరలు అక్కడ అమాంతం పెరుగుతున్నాయి. అయితే ఉత్పత్తి తక్కువ కావడం.. డిమాండ్ పెరిగిపోవడంతో.. గుడ్ల ధరలు భారీగా పెరుగుతున్నాయి. మరోవైపు.. బర్డ్ ఫ్లూ కారణంగా గుడ్ల ఉత్పత్తి బాగా తగ్గిపో యిందని అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలోనే గుడ్లు దొంగతనం జరగడం గమనార్హం. ఏకంగా 1 లక్ష గుడ్లను దుండగులు ఎత్తుకెళ్లినట్లు తాజాగా పోలీసులకు ఫిర్యాదు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అమెరికా వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కోడి గుడ్ల కొరత నెలకొనగా.. ఇప్పుడు ఏకంగా లక్ష గుడ్లు దొంగతనానికి గురి కావడం సంచలనంగా మారింది.

పెన్సిల్వేనియా రాష్ట్రంలోని గ్రీన్‌క్యాసెల్ నగరంలో ఉన్న పీట్ అండ్ గ్యారీస్ ఆర్గానిక్స్ ఎల్ఎల్‌సీ సంస్థకు చెందిన లక్ష గుడ్లు మాయం అయ్యాయి. రిటైల్ షాపులకు సరఫరా చేసేందుకు గుడ్లను లారీల్లో లోడ్ చేయగా.. ఆ లోడ్ నుంచి దొంగలు కోడి గుడ్లను ఎత్తుకెళ్లినట్లు సదరు వర్గాలు పోలీసులకు ఫిర్యాదు చేశాయి. చోరీ అయిన గుడ్ల విలువ 40 వేల డాలర్లు అని.. అయితే ఇది మన భారత కరెన్సీలో దాదాపు రూ. 35 లక్షలు ఉంటుందని తెలుస్తోంది.

గత కొన్ని రోజులుగా కోడి గుడ్ల కొరతతో అమెరికావాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2 ఏళ్ల క్రితం డజన్ గుడ్లు ఒక డాలర్ అంటే మన కరెన్సీలో రూ. 84 ఉండగా.. ఇప్పుడు అదే డజన్ గుడ్ల ధర ఏకంగా 7 డాలర్లు అంటే దాదాపు రూ. 590 పలుకుతున్నట్లు చెబుతున్నారు. గుడ్ల కొరత కారణంగానే ఒక్కసారిగా వీటి ధర అమాంతం పెరిగిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఇక అమెరికాలో గుడ్ల ధరలు పెరగడానికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి బర్డ్‌ఫ్లూ కాగా.. మరొకటి పెరుగుతున్న గుడ్ల డిమాండ్. గత 2 ఏళ్లుగా అమెరికాలోని పలు ప్రాంతాల్లో క్రమంగా బర్డ్‌ఫ్లూ ప్రభావం



పెరుగుతూ వస్తోంది. గత దశాబ్దకాలంలోనే ఇంతటి భారీ స్థాయిలో అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో బర్డ్‌ఫ్లూ వ్యాపించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. గతనెలలో లూసియానా రాష్ట్రంలో మనుషులకు కూడా ఈ ప్రాణాంత కరమైన స్థాయిలో ఉండే బర్డ్‌ఫ్లూ వేరియంట్‌ను డాక్టర్లు కనుగొన్నారు. దీంతో పౌల్ట్రీ యజమానులు.. ప్రతి నెలా లక్షలాది కోళ్లను చంపేస్తున్నారు. 2022లో బర్డ్ ఫ్లూ కారణంగా 10.4 కోట్ల గుడ్లు పెట్టే కోళ్లు చనిపోయాయని యునైటెడ్ ఎగ్ ప్రొడ్యూసర్స్ వెల్లడించింది. ఇవే కాకుండా గతేడాది అక్టోబర్‌లో 29 లక్షల కోళ్లు చనిపోయాయని.. ఈ కారణంగానే అమెరికాలో ప్రస్తుతం గుడ్ల కొరత ఏర్పడినట్లు చెబుతున్నారు. బర్డ్ ఫ్లూ కారణంగా చికెన్ తినలేని అమెరికన్లు మొత్తం.. ఇప్పుడు గుడ్లు తినడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని.. అందుకే గుడ్ల ధరలు భారీగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది. గుడ్ల ధరలు భారీగా పెరుగుతుం డటంతో గుడ్లతో తయారు చేసే వంటకాల ధరలను కూడా రెస్టారెంట్లు, హోటళ్లు పెంచుతున్నాయి.

**అమెరికాలో ప్రస్తుతం కోడి గుడ్ల కొరత నెలకొంది. కోడి గుడ్లను కొనుగోలు చేసేందుకు అమెరికన్లు భారీగా ఎగబడుతున్నారు. దీంతో కోడి గుడ్ల ధరలు అక్కడ అమాంతం పెరుగుతున్నాయి. అయితే ఉత్పత్తి తక్కువ కావడం.. డిమాండ్ పెరిగిపోవడంతో.. గుడ్ల ధరలు భారీగా పెరుగుతున్నాయి. మరోవైపు.. బర్డ్ ఫ్లూ కారణంగా గుడ్ల ఉత్పత్తి బాగా తగ్గిపోయిందని అధికారులు వెల్లడించారు.**

# భారత్‌తో సంప్రదింపులపై పాక్ ప్రధాని సన్నాయినొక్కులు!

దేశ విభజన జరిగిన 75 ఏళ్లు గడిచినా.. ఇప్పటికీ కశ్మీర్ అంశం రగులుతూనే ఉంది. దాయాది పాకిస్థాన్.. ఈ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించి భారత్‌ను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేస్తోంది. అయితే, ఈ కుట్రలను భారత్ తిప్పికొడుతూ.. పాక్ తీరును ఐరాస వంటి వేదికలపై ఎండగడుతోంది. కశ్మీర్‌లో అంగుళం భూమి కూడా వదులుకోబోమని... అది ఎప్పటికీ మా దేశంలో అంతర్భాగమేనని భారత్ కుండ బద్దలు కొడుతోంది. ఇందులో ఇతరుల జోక్యాన్ని సహించబోమని చెప్పింది. దాయాది పాకిస్థాన్ మరోసారి శాంతి మంత్రం వల్లించింది. కశ్మీర్ అంశం సహా భారత్‌తో ఉన్న అన్ని సమస్యలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకో వాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. కానీ, ఐక్యరాజ్యసమితిలో చేసిన వాగ్దానాలను భారత్ నెరవేర్చి, చర్చలకు ముందుకు రావాలంటూ పసన్నాయి నొక్కులు నొక్కింది. 'కశ్మీర్ సంఘీభావ దినం' సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ముజఫరాబాద్ అసెంబ్లీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశాల్లో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019 ఆగస్టు 5 నాటి ఆలోచన నుంచి భారత్ బయటకు రావాలని కోరారు. అయితే, ఐరాసకు చేసిన వాగ్దానం నేరవేర్చుతూ కశ్మీర్ సహా అన్ని సమస్యల పరిష్కారానికి చర్చలు జరపాలని షెహబాజ్ అన్నారు. పరోక్షంగా భారత ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దును పాక్ ప్రధాని ప్రస్తావించడం గమనార్హం. 'కశ్మీరీలకు స్వయం నిర్ణయాధికార హక్కు లభించే వరకు పాకిస్థాన్ దృఢమైన నైతిక, దౌత్య, రాజకీయ మద్దతును అందిస్తూనే ఉంటుంది' అని ఆయన అన్నారు, 'కశ్మీర్ సమస్యకు ఏకైక పరిష్కారం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం ప్రకారం స్వయం నిర్ణయాధికార హక్కు మాత్రమే' అని కూడా ఆయన తెలిపారు.

# రెండు పౌర విమానాలు ఢీ..

అగ్రరాజ్యం అమెరికాలో వరుసగా విమాన ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవలే మూడు ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలు ప్రజలు ప్రాణాలు కోల్పోగా.. తాజాగా మరో ప్రమాదం జరిగింది. సియాటెల్-టకోమా విమానాశ్రయంలో రెండు పౌర విమానాలు ఢీకొనగా.. అదృష్ట వశాత్తు ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టమూ సంభవించలేదు. కాకపోతే ఇందుకు సంబంధించిన వీడియో మాత్రం నెట్టింట తెగ వైరల్ అవుతుంది. అలాగే ప్రమాద సమయంలో రెండు విమానాల్లోనే పెద్ద ఎత్తున ప్రయాణికులు ఉండగా.. ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఈమధ్య కాలంలో అగ్రరాజ్యం అమెరికాలో వరుసగా విమాన ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇటీవలే మూడు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోగా.. తాజాగా మరో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రెండు పౌర విమానాలు ఢీకొన్నాయి. విమానాశ్రయంలోనే ఈ ప్రమాదం సంభవించగా.. ఆ సమయంలో రెండు విమానాల్లోనూ పెద్ద ఎత్తునే ప్రయాణికులు ఉన్నారు. అదృష్టవశాత్తు ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. అమెరికా వాషింగ్టన్‌లోని సియాటెల్ నగరంలో తాజాగా మరో విమాన ప్రమాదం జరిగింది. సియాటెల్-టకోమా అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం రోజు ఉదయం 10.17 గంటల సమయంలో డెల్టా ఎయిర్ లైన్స్, జపాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానాలు ప్రమాద వశాత్తు ఢీకొన్నాయి. డెల్టా ఎయిర్ లైన్స్‌కు చెందిన బోయింగ్ 737 విమానం 142 మంది ప్రయాణికు లతో సియాటెల్ నుంచి మెక్సికోలోని ప్యూర్టో వర్లర్టాకు వెళ్లాల్సి ఉండగా రన్‌వేపై సిద్ధంగా ఉంది.

అదే సమయంలో జపాన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన విమానం 172 మంది ప్రయాణికులు, 13 మంది సిబ్బందితో జపాన్‌లోని నరిటా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వచ్చి సియాటెల్‌లో ల్యాండ్ అయింది. ఈక్రమంలోనే టేకాఫ్‌కు సిద్ధంగా ఉన్న డెల్టా ఎయిర్ లైన్స్ విమానం తోక భాగాన్ని జపాన్ విమానం రెక్కలతో ఢీకొట్టింది. ప్రమాద విషయం గుర్తించిన రెండు విమానాల్లోని సిబ్బంది వెంటనే.. సదరు విమానాల నుంచి ప్రయాణికులను కిందకు దింపేశారు. అదృష్టవశాత్తు ఎలాంటి ఘోర ప్రమాదమూ జరగలేదు.

# ఏపీలో మంత్రులకు ర్యాంకులు..

ఎన్ఎండీ ఫరూఖ్ – మైనార్టీ, న్యాయ శాఖల మంత్రి
కందుల దుర్గేష్ – పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి
కొండపల్లి శ్రీనివాస్ – ఎమ్ఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎమ్పవర్‌మెంట్ శాఖల మంత్రి
నాదెండ్ల మనోహర్ – ఆహారం, పౌర సరఫరాల శాఖ మంత్రి
డోలా బాలవీరాంజనేయస్వామి – సాంఘిక సంక్షేమం, సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ శాఖల మంత్రి
నారా చంద్రబాబు నాయుడు – ముఖ్యమంత్రి
సత్యకుమార్ – ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, మెడికల్ ఎడ్యుకేషన్ శాఖ మంత్రి
నారా లోకేష్ – ఐటీ, మానవవనరుల శాఖ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖల మంత్రి
బీసీ జనార్థన్‌రెడ్డి – రహదారులు, భవనాల శాఖ మంత్రి
పవన్ కళ్యాణ్ – డిప్యూటీ సీఎం
సవిత – బీసీ సంక్షేమం, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి
కొల్లు రవీంద్ర – గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి
గొట్టిపాటి రవికుమార్ – విద్యుత్ శాఖ మంత్రి
నారాయణ – మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి
టీజీ భరత్ – పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి
ఆనం రామనారాయణరెడ్డి – దేవాదాయ శాఖ మంత్రి
కింజరాపు అచ్చెన్నాయుడు – వ్యవసాయం, సహకారశాఖ, మార్కెటింగ్, పశుసంవర్థక శాఖ, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య శాఖలు
మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి – రవాణా, యువజన సర్వీసులు, క్రీడలు
గుమ్మడి సంధ్యారాణి –స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ
వంగలపూడి అనిత – హోం శాఖ
అనగాని సత్యప్రసాద్ – రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖలు
నిమ్మల రామానాయుడు – జలవనరుల అభివృద్ధి శాఖలు
కొలుసు పార్థసారధి – గృహ నిర్మాణం, I&PR శాఖలు
పయ్యావుల కేశవ్ – ఆర్థిక, ప్రణాళిక, కమర్షియల్ ట్యాక్సెస్, శాసనసభ వ్యవహారాల శాఖలు
వాసంశెట్టి సుభాష్ – కార్మిక, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్



పనితీరు, ఫైల్స్ క్లియరెన్స్ ఆధారంగా ఏపీ ప్రభుత్వం.. మంత్రులకు ర్యాంకులు విడుదల చేసింది. అయితే ఈ మంత్రుల జాబితాలో తొలి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ నిలవగా.. ఆఖరి ప్లేస్‌లో మంత్రి వాసంశెట్టి సుభాష్ నిలిచారు. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రివర్గంలో కీలకమైన పవన్ కళ్యాణ్, నారా లోకేష్, వంగలపూడి అనిత ఏ స్థానాల్లో ఉన్నారంటే?

ఇవాళ జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక విషయాలు వెల్లడించారు. మంత్రుల పనితీరు ఆధారంగా వారికి ర్యాంకులు కేటాయించారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డిసెంబర్ నెలఖారు వరకు.. మంత్రుల వద్దకు వచ్చిన దస్త్రాలను క్లియర్ చేయడం ఆధారంగా వారికి ర్యాంకులు ఇచ్చారు. ఈ ర్యాంకుల్లో మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ నిలిచారు. ఇక చిట్ట చివరి స్థానంలో వాసంశెట్టి సుభాష్ ఉన్నారు. ఇక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పదో స్థానంలో ఉండగా.. హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత 20వ స్థానంలో నిలిచారు. ఇక మంత్ర నారా లోకేష్ 8వ స్థానంలో ఉన్నట్లు ఈ లిస్ట్ చెబుతోంది. మంత్రులు తమ వద్దకు వచ్చిన దస్త్రాలను వేగంగా క్లియర్ చేయాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించారు. డిసెంబరు వరకు దస్త్రాల క్లియరెన్స్‌లో పనితీరును ఆధారంగా ఈ ర్యాంకులు ఇచ్చినట్లు మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఇక ఈ లిస్ట్‌లో తాను 6వ స్థానంలో ఉన్నట్టు సీఎం స్పష్టం చేశారు. దస్త్రాల క్లియరెన్స్‌లో మొదటి నుంచి చివరివరకు వరుసగా మంత్రుల పేర్లు వారి శాఖలు కింద ఇవ్వడం జరిగింది.

## తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ

### పథకాలకు ముహూర్తం ఫిక్స్..



ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేశారు. ఈ క్రమంలోనే ఏపీ వాసులు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసా వంటి పథకాలను అమలు చేసేందుకు ముహూర్తం ఫిక్స్ చేశారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని.. ఇందుకోసం వచ్చే 3 నెలల పాటు అంతా కలిసి జనంలోకి వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు బాధ్యత తీసుకోవాలని సీఎం వెల్లడించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర సచివాలయంలో ఇవాళ భేటీ అయిన ఏపీ కేబినెట్ మొత్తం 21 అంశాలకు ఆమోద ముద్ర వేసింది. ఏప్రిల్ నెల నుంచే ఏపీలో మత్స్యకార భరోసా అమలు చేయాలని ఏపీ మంత్రి వర్గం నిర్ణయించింది. మరోవైపు.. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకాన్ని అమలులోకి తీసుకురావాలని నిర్ణయం చీసుకుంది. మరోవైపు.. అన్నదాత సుఖీభవ పథకం కోసం విధివిధానాలు రూపొందించాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు.

వచ్చే 3 నెలల పాటు జనంలోకి వెళ్లాలని.. మంత్రులకు సూచించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని హితవు పలికారు. ఇక ఎమ్మెల్సీ ఎన్నికల్లో బాధ్యత మొత్తం మంత్రులే తీసుకోవాలని వెల్లడించారు. మరోవైపు.. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల మార్జిన్‌ను భారీగా పెంచుతూ ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 10.5 శాతం ఉన్న లిక్కర్ షాపుల మార్జిన్‌ను 14 శాతానికి పెంచేందుకు ఏపీ మంత్రివర్గం అంగీకారం తెలిపింది.

ఇదే సమయంలో ఎంఎస్ఎంఈ, ఎంఈడీపీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రిక్ మొబిలిటీ, టెక్స్‌టైల్ అండ్ గార్మెంట్స్ పాలసీల్లో పలు సవరణలకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా పారిశ్రామిక వేత్తలకు చేయూతను అందించేలా విధానాల్లో సవరణలకు కేబినెట్ అంగీకారం తెలిపింది. ఇలాంటి వారికి విద్యుత్ సహా పలు విభాగాల్లో ప్రత్యేక రాయితీలు, అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఇటీవల సీఎం చంద్రబాబు నేతృత్వంలో జరిగిన పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో ఆమోదం తెలిపిన దాదాపు రూ.45 వేల కోట్ల పెట్టుబడులకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

మరోవైపు.. రాష్ట్రంలో 2014–2019 మధ్య చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ అధికారంలో ఉండగా చేపట్టిన నీరు–చెట్టు పనులకు సంబంధించి ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న బిల్లులకు మంత్రివర్గం మోక్షం కల్పించింది. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద నిర్మించే ఇళ్లకు కొత్త టెండర్లు పిలిచే అంశంపైనా మంత్రివర్గంలో చర్చ జరిపారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో పోటు కార్మికులకు సంబంధించిన 15 పోస్టులను సూపర్‌వైజర్ స్థాయికి పెంచేందుకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. తిరుపతి జిల్లా తమ్మినపట్నం.. కొత్తపట్నంలో చెన్నై–బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధికి పరిహారం కింద ఒక్కో ఎకరానికి రూ.8 లక్షల చొప్పున దాదాపు రూ.79 కోట్లు చెల్లించేందుకు మంత్రివర్గం అంగీకారం తెలిపింది.

## ఎన్నికలప్పుడు మొత్తుకున్నా వినలేదు..ఆ డబ్బులెక్కడ...



ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి తొమ్మిది నెలల పాలనలో చేసిన విధ్వంసాలు అన్నీ ఇన్నీ కావన్నారు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీల పేరుతో ఊదర గొట్టిన చంద్రబాబు.. ఆ పథకాలను ఎందుకు అమలు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. కూటమి 9 నెలలో పాలనలో ఆంధ్రప్రదేశ్ అప్పులపాలైందని.. తనలా చంద్రబాబు పథకాలకు బటన్ ఎందుకు నొక్కలేకపోతున్నారని ప్రశ్నించారు.

'బాబు ష్యూరిటీ–భవిష్యత్ గ్యారంటీ' కాస్త 9 నెలల తర్వాత 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ'గా మారిందని ఎద్దేవా చేశారు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎష్ జగన్. ఈ తొమ్మిది నెలలలో కూటమి ప్రభుత్వం అప్పుల్లో రికార్డ్ బద్దలు కొట్టిందని.. ఏకంగా 80 వేల కోట్లు అప్పు తెచ్చిందని.. అమరావతి నిర్మాణం పేరుతో మరో రూ.52 వేల కోట్ల అప్పులు చేయబోతోందని ధ్వజమెత్తారు. ఈ 9 నెలల కాలంలో మొత్తం అప్పులు రూ.1.45 లక్షల కోట్లకుపైనే ఉందని విమర్శించారు. రాష్ట్రంలో ఏ పథకాలు అమలు చేయడం లేదని.. అలాంటప్పుడు ఈ రూ.1.45 లక్షల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయని ప్రశ్నించారు. బటన్ నొక్కడం పెద్ద పనా.. ముసలోళ్లు కూడా బటన్ నొక్కుతారంటూ మాట్లాడిన చంద్రబాబు ఈ తొమ్మిది నెలల్లో ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు జగన్. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అంటూ ఇంటింటా ప్రచారం చేశారని.. 'నీకు రూ.రూ. 15వేలు, నీకు రూ.15వేలు' అంటూ గొప్పలు చెప్పి హామీలపై ఇంటింటికీ బాండ్లు కూడా ఇచ్చారన్నారు. ఒకవేళ ఈ హామీలను అమలు చేయకపోతే చొక్కా పట్టుకుని నిలదీయమన్నారని.. మరి ఇప్పుడు ఎవరి చొక్కా పట్టుకోవాలన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, బాండ్ల ఏమయ్యాయో చెప్పాలన్నారు. కొత్త ఉద్యోగాలు ఇచ్చింది లేదు కానీ ఉన్న ఉద్యోగాలు పీకేశారని మండిపడ్డారు జగన్. 2 లక్షల 60 వేల మంది వాలంటీర్లు, మద్యం షాపుల్లో పనిచేసే 18 వేల మంది ఉద్యోగుల్ని తొలగించారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులను కూడా కుదిం చేస్తున్నారన్నారు. ఐఆర్ పేరుతో ప్రభుత్వ ఉద్యోగు లను మోసం చేశారని.. పీఆర్సీ చైర్మన్‌తో బలవంతంగా రాజీనామా చేయించారన్నారు జగన్. ఉద్యోగులకు మూడు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన.. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఉద్యోగ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏ నెల ఒకటో తారీఖు జీతాలిస్తున్నారో చెప్పాలని.. ఇది ఆర్థిక విధ్వంసం అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో నాలుగు పోర్టులు ప్రారంభించామని.. పది పిషింగ్ హార్బర్‌ల నిర్మాణం కూడా చేపట్టామన్నారు జగన్.. వాటిని ఇప్పుడు ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కొత్త మెడికల్ కాలేజీలు తీసుకొచ్చామని.. కూటమి అధికారంలోకి వచ్చాక ఆస్తులన్నింటిని అమ్మేస్తున్నారన్నారు. మెడికల్ కాలేజీకి సీట్లు వద్దంటూ కేంద్రానికి లేఖలు రాస్తున్నారని.. చంద్రబాబు దృష్టిలో సంపద సృష్టి అంటే.. తన ఆస్తులు, తన వాళ్ల ఆస్తులు పెంచుకోవడమేనన్నారు. రాష్ట్రంలోఇసుక స్కాంలు జరుగుతున్నాయని.. తమ ప్రభుత్వ హయాంలో కంటే డబుల్ రేట్లకు ఇసుక అమ్ముతున్నారన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న మద్యం షాపులు ప్రైవేట్ పరంచేశారన్నారు. ఇసుక, మద్యం, ఫ్లై యాష్.. ఇలా అన్ని మాఫియాలేనన్నారు. ప్రతీ నియోజక వర్గంలో.. మండలంలో, గ్రామంలో పేకాట క్లబ్‌లు నడిపిస్తున్నారని మండిపడ్డారు.

పెద్ద బాబు, చిన్నబాబు ఆధ్వర్యంలోనే ఇవన్నీ నడుస్తున్నాయ న్నారు. ప్రభుత్వ ఆదాయం తగ్గుతుంటే.. చంద్రబాబు ఆదాయం పెరుగుతోందన్నారు. ఇవన్నీ జరుగుతున్నాయి కాబట్టే సంపద సృష్టి జరగడం లేదని.. రాష్ట్ర ఆదాయం ఆవిరి అవుతోందన్నారు మాజీ ముఖ్యమంత్రి. ఇన్ని జరుగుతున్నా.. చంద్రబాబును ఎవరూ ప్రశ్నించడం లేదన్నారు. ప్రశ్నించేవారిని వేధిస్తున్నారని..


సంపాదించే మార్గం ఉంటే తన చెవిలో చెప్పమని చంద్రబాబు అంటున్నారని సెటైర్లు పేల్చారు. చంద్రబాబు మోసాల్లో పీహెచ్‌డీ చేశారని.. నటనలోనూ మేటి అన్నారు. నటనలో బాబుకి అవార్డు ఇవ్వాల్సిందేన ని.. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్ర లేపడమేనన్నారు. తప్పుడు ప్రచారం చేయడం చంద్రబాబుకు కొత్తేమీ కాదని.. దావోస్ పర్యటనలకు వెళ్లి అబద్ధాలు చెప్పారన్నారు. చంద్ర బాబు కేంద్ర బడ్జెట్‌లో ఏం సాధించారని ప్రశ్నించా రు.. చంద్రబాబు పలుకుబడి ఏపాటిదో ఇక్కడే అర్థమవుతోందన్నారు. బాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళతామన్నారు.

## రూ.5కే కిలో చికెన్.. కండిషన్ ఉందండోయ్

కేజీ చికెన్ కేవలం రూ.5కే.. మంచి ఆఫర్ రండి బాబూ రండి అంటూ ఓ షాపు యజమాని మైక్ పెట్టి అనౌన్స్ చేస్తున్నారు. ఇంకేముందు జనాలు రూ.5కే చికెన్ అనగానే షాపుకు క్యూ కట్టారు.. రూ.5 ఇచ్చి చికెన్ తీసుకెళ్తున్నారు. కాకపోతే అక్కడ చిన్న కండిషన్ ఉంది.. అదేం టంటే.. కేజీ చికెన్ కావాలంటే రూ..5 నోటు తీసుకెళ్లాల్సి ఉంటుంది. రూ.5కే కిలో చికెన్ ఏంటని షాకవుతున్నారా.. మీరు వింటున్నది నిజమే. కేవలం రూ.5 ఇస్తే చాలు కేజీ చికెన్ ఇస్తామని ఆఫర్ ప్రకటించారు.. కాకపోతే చిన్న కండిషన్ అప్లై అంటున్నారు షాపు యజమాని. ఇంతకీ కండిషన్ ఏంటి?.. రూ.5కే చికెన్ ఎందుకు ఇస్తున్నారో తెలిస్తే కాస్త వెరైటీగా అనిపిస్తోంది. విజయనగరం జిల్లా రాజాంలో ఓ చికెన్ షాపు యజమాని ప్రకటించిన ఈ ఆఫర్ గురించి ఆసక్తికర చర్చ జరుగుతోంది. రాజాంలో ఎంఆర్ చికెన్ షాపును నిర్వహిస్తున్న యజమాని మాంసం ప్రియులకు అదిరిపోయే ఆఫర్ ప్రకటించారు. తన షాపుకు కూడా బిజినెస్ ప్రమోషన్ కోసం ప్లాన్ చేశారు.రూ.5కే కిలో చికెన్ ఇస్తామని ప్రకటించారు.. కాకపోతే చిన్న కండిషన్ ఉంది. కేజీ చికెన్ కావాలంటే.. 5 రూపాయల నోటు తీసుకెళ్లాల్సి ఉంటుంది. వెంటనే ఆ ఆలోచనను అమలు చేసి కస్టర్మలకు బంపరాఫర్ ప్రకటించా రు. రూ.5కే కిలో చికెన్ అంటూ ప్రశ్నించారు. ఎంఆర్ చికెన్ షాపు యజమాని.. మైక్ పెట్టి మరీ రూ.5 నోటుకి కిలో చికెన్ ఇస్తామని అనౌన్స్ చేశారు. ఇంకేముంది జనాలు షాపు దగ్గరకు క్యూ కట్టారు.. చాలామంది రూ.5 నోటు ఇచ్చి కేజీ చికెన్ పట్టుకెళ్లారు. అంతేకాదం డోయ్ ఎంఆర్ చికెన్ షాపు యజమానికి దేశభక్తి కూడా ఎక్కువే.. తన షాపులో దేశంలోని ప్రముఖుల ఫోటోలను కూడా ఏర్పాటు చేశారు. తన షాపులో ఐదుగురికి ఉపాధి కల్పించి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంకేం రాజాంవాసులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి.. రూ.5 నోటు ఇచ్చి కేజీ చికెన్ తీసుకెళ్లండి. మరి రూ.5కే చికెన్ షాపు యజమానికి లాభాల ఉండవు.. అసలే మార్కెట్‌లో కేజీ చికెన్ ధర రూ.240 వరకు నడుస్తోంది. మరి ఇలాంటప్పుడు ఈయన ఏ ధైర్యంతో ఆఫర్ పెట్టారని పట్టణంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

## మహిళల కోసం ఉపాసన గొప్ప నిర్ణయం..

టాలీవుడ్ హీరో రామ్‌చరణ్ సతీమని ఉపాసన కీలక నిర్ణయం తీసుకున్నారు. తన తాత అపోలో ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి 93వ జన్మదినాన్ని పురస్కరించుకుని అపోలో సంస్థల వైస్ ఛైర్మన్, రామ్‌చరణ్ సతీమణి ఉపాసన ఫౌండేషన్ తరఫున ఏపీలో సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు టాలీవుడ్ హీరో రామ్‌చరణ్ సతీమణి ఉపాసన. తన తాత పుట్టిన రోజు సందర్భంగా పెద్ద మనసుతో కీలక ప్రకటన చేశారు.



రామ్‌చరణ్ బాబాయి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గం నుంచి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు ప్రకటించారు. అపోలో సంస్థల ఉపాధ్యక్షురాలి హోదాలో.. ఉపాసన తన తాత, అపోలో హాస్పిటల్స్ అధినేత ప్రతాప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మహిళా శిశు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు తాత ప్రతాప్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ట్వీట్ చేశారు. అపోలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల రూపురేఖలను సమూలంగా మార్చి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు ముందుకొచ్చారు.ఈ సమాజం కోసం ఒక గొప్ప అడుగు ముందుకు వేస్తున్నామన్నారు.. రాష్ట్రంలోని 109 అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులు కల్పిస్తామని ప్రకటించారు. ముందుగా పిఠాపురంలో ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తామని.. రాష్ట్రవ్యాప్తంగా పిల్లలు, మహిళలకు మెరుగైన వైద్య సేవలు, పౌష్టికాహారం అందించడమే తమ ఫౌండేషన్ లక్ష్యం అన్నారు. ఈ గొప్ప కార్యక్రమానికి సంబంధించి త్వరలోనే ఐసీడీఎస్ అధికారులతో సమావేశం నిర్వహించి విధానాలను రూపొందిస్తామని చెప్పారు. ఏపీలో చేపట్టబోయే ఈ కార్యక్రమానికిఅపోలో హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలకు చెందిన సీఎస్ఆర్ నిధులు కేటాయిస్తామన్నారు.'గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం అనంతరం మహిళలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడం.. ప్రసూతి, శిశు మరణాలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం. మహిళా సాధికారతపై అవగాహన కల్పిస్తాం. ఇది ప్రారంభం మాత్రమే.. త్వరలోనే 109 అంగన్‌వాడీ భవనాలు పునరుద్ధరిస్తాం' అంటూ ట్వీట్ చేశారు.



## వైసీపీకి రాజీనామాలపై జగన్ స్పందన

విజయసాయిరెడ్డి రాజీనామాపై మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయసాయిరెడ్డి అయినా.. ఎవరైనా పార్టీని వీడి వెళ్లేవారు ఒక విషయం గుర్తుంచుకోవాలని చెప్పారు. భయపడి, లొంగి.. వ్యక్తిత్వం తగ్గించుకుంటే ఎలా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం, నమ్మకం ముఖ్యమని తేల్చి చెప్పారు. అదే సమయంలో ఇవాళ వైసీపీ ఉందంటే.. అది నాయకుల వల్ల కాదని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

వైసీపీ కీలక నేత, రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి.. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఇటీవల సంచలన ప్రకటన చేసి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఎంపీ పదవితోపాటు.. వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే తాను ఏ పార్టీలో చేరడం లేదని తేల్చి చెప్పిన విజయసాయిరెడ్డి.. వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తానని చెప్పడంతో అంతా షాక్ అయ్యారు. ఈ క్రమంలోనే తాజాగా విజయసాయిరెడ్డి రాజీనామాపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పందించారు. పార్టీ అధికారంలో ఉన్నపుడు ఉండి.. అధికారం పోయిన తర్వాత రాజీనామా చేయడం ఏంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అదే సమయంలో విజయసాయిరెడ్డి మాత్రమే కాకుండా.. ఇప్పటివరకు పార్టీని వీడినవారు.. వీడాలి అనుకునేవారికి వైఎస్ జగన్ కీలక విషయాలు చెప్పారు.

వ్యక్తిత్వం, విశ్వాసం అనేవి రాజకీయాల్లో చాలా ముఖ్యమని వైఎస్ జగన్ తెలిపారు. ప్రలోభాలకు లొంగి.. లేదంటే భయపడి.. వ్యక్తిత్వం తగ్గించుకుంటే ఎలా అని ప్రశ్నించారు. అయితే ఇది ఒక్క విజయసాయిరెడ్డికి మాత్రమే కాదని.. అధికారం పోయిన తర్వాత గత కొన్ని నెలలుగా పార్టీ నుంచి వెళ్లిపోయిన అందరికీ ఇదే వర్తిస్తుందని జగన్ స్పష్టం చేశారు. ఇంకా ఒకరో.. ఇద్దరో వైసీపీ నుంచి వెళ్లిపోయే వాళ్లు ఉంటే వాళ్లకైనా ఇదే వర్తిస్తుందని కుండబద్ధలు కొట్టినట్లు చెప్పారు. వైసీపీ పార్టీ ఇవాళ.. ఉంది అంటే అది నాయకుల వల్ల కాదని చెప్పారు.

వైసీపీని వీడుతున్న రాజ్యసభ సభ్యుల అంశాన్ని జగన్ గుర్తు చేశారు. ముఖ్యంగా ఇటీవల రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి అంశాన్ని ప్రస్తావించారు. వైసీపీ నుంచి బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలని తెలిపారు. 5 ఏళ్లు కష్టపడితే మన టైమ్ వస్తుందని.. అందుకే విశ్వసనీయత ముఖ్యమని పదే పదే గుర్తు చేశారు. వైసీపీ రాజ్యసభ ఎంపీలు పార్టీని వీడటం సహా.. పార్టీ నేతలు, కార్యకర్తలపై నమోదు అవుతున్న కేసులపైనా ఈ సందర్భంగా వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేతలపై చంద్రబాబు ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతోందని ఆయన ఆరోపించారు.

అంతేకాకుండా మద్యం విషయంలో కూడా మిథున్ రెడ్డి పేరును తీసుకురావడంపైనా ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని జగన్ ప్రశ్నించారు. మిథున్ రెడ్డి తండ్రి ఏ శాఖ మంత్రి అని.. ఆయనకు మద్యానికి సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఎవరో ఒకరిని ఇరికించడం.. వారిపై కేసులు పెట్టడం ద్వారా తమ పార్టీని, పార్టీ నేతలు ఇబ్బంది పెట్టాలని కూటమి ప్రభుత్వం చూస్తోందరని జగన్ తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

## ట్రంప్‌కు కేఏ పాల్ వార్నింగ్..!



అక్రమ వలసదారులను భారత్‌కు తరలించిన నేపథ్యంలో.. వారి కాళ్లు చేతులు కట్టేసి తీసుకురావటంపై కేఏ పాల్ సీరియస్ అయ్యారు. వాళ్లేమైనా ఉగ్రవాదులా.. రేపిస్టులా అని ప్రశ్నించారు. భారతీయుల కోసం తాను ఏమైనా చేస్తానని చెప్పుకొచ్చారు. ఇంత జరుగుతుంటే.. ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ అమెరికా పర్యటన రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. సంచలన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు.. రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలపైనో.. రాజకీయ పార్టీల నేతలపైనో విమర్శలు చేసే కేఏ పాల్.. ఈసారి ఏకంగా అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మీద కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం కామెంట్లతో ఆగకుండా వార్నింగ్ కూడా ఇచ్చారు. తాను భారతీయుల కోసం ఏమైనా చేస్తానన్నారు. ఎవరితో పెట్టుకున్నా భారతీయులతో పెట్టుకోవద్దని ట్రంప్‌కి వార్నింగ్ ఇచ్చారు. ట్రంప్ తనకు స్నేహితుడు కాబట్టి.. ముందుగా సూచన చేస్తున్నానని కేఏ పాల్ చెప్పుకొచ్చారు. విశాఖలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత దేశ పౌరులకు ట్రంప్ బేడీలు వేస్తుంటే ప్రధాని నరేంద్ర మోదీ ఏం చేస్తున్నారని కేఏ పాల్ ప్రశ్నించారు. ఒకప్పుడు నరేంద్ర మోదీని తిట్టిన చంద్రబాబు.. ఇప్పుడు తెగ పొగుడుతున్నాడని కేఏ పాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత జరుగుతుంటే మన ఎంపీలు ఏం చేస్తున్నారని పాల్ ఫైర్ అయ్యారు. అమెరికాలో ఇబ్బందులు పడుతున్న భారతీయులంతా కేఏ పాల్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని.. అమెరికాలో భారతీయులకు ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు పాల్. డొనాల్డ్ ట్రంప్ భార్య కూడా అమెరికాకు విజిట్ వీసా మీదే వచ్చిందని కేఏ పాల్ తెలిపారు. ఆమెను కూడా ఇప్పుడు పంపించేస్తే కుదురుతుందా..? అని పాల్ లాజిక్ లాగారు. ట్రంప్‌కి మిలానియా మూడో భార్య అని గుర్తు చేసిన పాల్.. ఏపీలో పవన్ కళ్యాణ్ కూడా ట్రంప్‌ను ఫాలో అవుతున్నాడంటూ కేఏ పాల్ సెటైర్లు వేశారు.

# కులగణన సర్వేలో పాల్గొనని వారికి సూపర్ ఛాన్స్..

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేకు సంబంధించిన రిపోర్టును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. దీనిపై రకరకాల చర్చలు తెరపైకి వస్తున్నాయి.. ఈ క్రమంలో.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. కులగణనలో చాలా మంది పాల్గొనలేదని.. వారి వివరాలు రిపోర్టులో లేవని పలువురు ఆరోపిస్తుండటంతో.. వాళ్లకు మరో ఛాన్స్ ఇస్తున్నట్టు భట్టి విక్రమార్క తెలిపారు. ఆసక్తి ఉన్నవారు ముందుకొచ్చి వివరాలు ఇస్తే.. తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

తెలంగాణ ప్రస్తుతం కులగణన సర్వే రిపోర్టుపై సర్వత్రా చర్చనడుస్తోంది. అయితే.. ఈ కులగణన సర్వేలో చాలా మంది పాల్గొనలేదని.. వారికి సంబంధించిన డేటా రిపోర్టులో లేదన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. కులగణన సర్వేలో పాల్గొనని వారిలో ఆసక్తి ఉన్నవారు ఇప్పుడైనా సరే.. ముందుకొచ్చి సమాచారం ఇస్తే తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గం చూపించేందుకు ఈ కులగణన సర్వే సమాచారం ఉపయోగపడు తుందని భట్టి పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కులగణన సర్వే మొదలుపెట్టడానికి సుదీర్ఘ కసరత్తు చేసినట్లు భట్టి వివరించారు. కులగణన సర్వే విజయవంతంగా పూర్తి చేసి అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని చెప్పారు. దేశంలోనే తొలిసారి కులగణన సర్వేను పూర్తిచేసింది తెలంగాణ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. కొన్ని దశాబ్దాలుగా కొన్ని వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్న కులగణన సర్వే పూర్తి చేసి చట్టసభలో ప్రవేశపెట్టడం చాలా సంతోషంగా ఉందని భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. కులగణన చాలా పారదర్శకంగా, శాస్త్రీయంగా జరిగిందని వివరించారు. ఈ సర్వే



రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్, ఒక ఎక్స్రే లాంటిదని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుందన్నారు. సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. సామాజిక, ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల అమలుకు సర్వే సమాచారాన్ని వినియోగించనున్నట్టు పేర్కొన్నారు.

కులగణన జరగొద్దని కొంతమంది చేసిన తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టిన ప్రజలకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. సర్వే సక్సెస్ అయ్యేందుకు సహకరించిన ప్రజలకు, శాస్త్రీయంగా సర్వే చేసిన అధికారులకు భట్టి ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడినవర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తోందని భట్టి విక్రమార్క అన్నారు. త్వరలోనే మీడియా సమావేశం నిర్వహించి సర్వే జరిగిన తీరును ప్రజల ముందు ఉంచుతామని తెలిపారు.

# భార్యతో గొడవపడి ఎస్సై సూసైడ్

మలుగు జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఓ ఏఆర్ ఎస్సై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్యతో గొడవపడి ఆమెను ఇంటి నుంచి పంపేసిన ఎస్సై ఆ తర్వాత గదిలోకి వెళ్లి ఉరేసుకున్నాడు. ఈ ఘటనలో అతడి కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. కుటుంబ కలహాలే ఆత్మహత్యకు కారణంగా పోలీసులు కేసు నమోదు చేశారు.

తెలంగాణ పోలీస్ శాఖలో వరుస విషాదాలు కలవరపాటుకు గురిచేస్తున్నాయి. రెండ్రోజుల క్రితం ఓ ఎస్సై రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. మరో ఎస్సై గుండెపోటుతో ప్రాణాలు కోల్పోయాడు. తాజాగా.. ఓ ఏఆర్ ఎస్సై ఉరేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. భార్యతో గొడవపడి సూసైడ్ చేసుకున్నాడు. ఈ ఘటన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పస్రా గ్రామానికి చెందిన నర్సయ్య అనే వ్యక్తి ఆర్ఎస్గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారంలో విదులు నిర్వహిస్తున్నాడు. నర్సయ్య భార్య సునీత ములుగు జిల్లాలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో టీచర్గా ఉద్యోగం చేస్తున్నారు.

ఇటీవల విధులకు సెలవు పెట్టిన నర్సయ్య.. బుధవారం భార్య, పిల్లల వద్దకు వచ్చాడు. అయితే నిన్న సాయంత్రం భార్యతో గొడవపడి ఆమెను ఇంటి నుంచి గెంటేశాడు. దీంతో పిల్లలతో కలిసి సునీత హనుమకొండలోని బంధువుల ఇంటికి వెళ్లింది. ఆ తర్వాత రాత్రి నుంచి సునీత ఎన్నిసార్లు ఫోన్ చేసినా.. నర్సయ్య కాల్ లిఫ్ట్ చేయలేదు. దీంతో గొడవ విషయం బంధువులకు చెప్పింది. ఉదయాన్నే వారిని తీసుకొని ఇంటికి వెళ్లి తలుపు తట్టింది. ఎన్నిసార్లు తలుపు తట్టినా తీయకపోవటంతో స్థానికుల సహకారంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. వారు వచ్చి తలుపులు పగులగొట్టి చూడగా.. ఫ్యానుకు ఉరేసుకొని కనిపించాడు. దీంతో సునీక కన్నీరు మున్నీరుగా విలపించింది. ఘటనపై కేసు నమోదు చేసకున్న పోలీసులు విచారణ చేపట్టారు. కుటుంబ కళహాలతోనే సూసైడ్ చేసుకున్నట్లు కేసు ఫైల్ చేశారు. కాగా, భార్యాభర్తల మధ్య మనస్పర్థలు, ఆపై ఆత్మహత్యలు పెరిగిపోతున్న ఘటనలు ఇటీవల కాలంలో పెరిగిపోయాయి. ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో మంచి స్థానంలో ఉన్నవారు కూడా చిన్న చిన్న విషయాలకే గొడవ పడుతున్నారు. క్షణికావేశంతో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆధిపత్య ధోరణితో పంతాలకు పోయి ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇది మంచి పద్ధతి కాదని వ్యక్తిత్వ వికాస నిపుణులు అంటున్నారు. వివాహ బంధాన్ని నిలబెట్టుకోవాలంటే ఒకరినొకరు అర్థం చేసుకుని మెలగాలని సూచిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ సమావేశానికి ఆ ఎమ్మెల్యేలు డుమ్మా..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగుతున్న సీఎల్పీ సమావేశం కొనసాగుతోంది. హైదరాబాద్లోని మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి కేంద్రంలో సమావేశం జరుగుతుండగా.. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యచరణపై చర్చిస్తున్నారు. సమావేశానికి 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ రెండు కూడా చారిత్రాత్మక నిర్ణయాలని.. వాటని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్ ఆదేశించారు. అంరెండు భారీ బహిరంగ సభలు పెట్టాలని నిర్ణయించారు. ఉత్తర తెలంగాణలో బీసీ కులగణన సభ, ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఎస్సీ వర్గీకరణ సభలకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సభలకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నారు.




కాగా, ఈ సమావేశానికి పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. సీఎల్పీ సమావేశానికి రావాలని ఆహ్వానం పంపినా.. వారు వెళ్లలేదు. చివరి నిమిషంలో సీఎల్పీ మీటింగ్కు గైర్హాజరయ్యారు. ఫిరాయింపుల కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉంది. రెండ్రోజుల క్రితం అసెంబ్లీ కార్యదర్శి వారికి నోటీసులు కూడా జారి చేశారు. ఈ నేపథ్యంలో సీఎల్పీ సమావేశానికి హాజరైతే చిక్కులు ఎదుర్కోవాల్సి వస్తుందని చివరి నిమిషంలో గైర్హాజరైనట్లు తెలుస్తోంది. ఈ మీటింగ్కు అటెండ్ అయితే బీఆర్ఎస్ పార్టీకి ఛాన్స్ ఇచ్చినట్లు అవుతుందని.. ఫిరాయింపులకు పాల్పిడనట్లు సుప్రీం కోర్టుకు సంకేతాలు వెళ్తాయనే కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

సీఎల్పీ సమావేశానికి ముందు మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్.. బీసీ కులగణన శాస్త్రీయ పద్ధతిలో జరిగిందన్నారు. ఐఏఎస్ల అధికారుల ఆధ్వర్యంలో దాదాపు లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులను గ్రామాల్లో ఇంటి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించినట్లు వెల్లడించారు. కొంత మంది బలహీన వర్గాల మేధావులు, సంఘాల వారు ఏదో తప్పు జరిగినట్లుగా అనవసర కామెంట్లు చేస్తున్నారని మండిపడ్డారు. బలహీన వర్గాలకు న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కుల గణన లెక్కల విషయంలో ఎవరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి రావడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

# తెల్లారక ముందే టెన్త్ విద్యార్థి ఇంటికెళ్లిన జిల్లా కలెక్టర్..

టీచర్ అవతారం ఎత్తి క్లాస్ రూమ్లో విద్యార్థులకు పాఠాలు బోధించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మరో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. త్వరలో పదో తరగతి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో.. టెన్త్ ఎగ్జాగమ్స్ కోసం ప్రిపేర్ అవుతోన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం తన వంతు సాయం చేయాలని కలెక్టర్ భావించారు. 'హాస్టల్ నిద్ర'లో భాగంగా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో నిద్రించిన ఆయన.. తెల్లవారుజామున 5.30 గంటలకు ఎలాంటి సమాచారం లేకుండా శేరి గూడెం గ్రామాని కి చెందిన పదో తరగతి విద్యార్థి భరత్ చంద్ర ఇంటి తలుపు తట్టారు. అనంతరం తనను తాను పరిచయం చేసుకున్నారు. తెల్లారక ముందే కలెక్టర్ తమ ఇంటికి రావడంతో ఆ విద్యార్థి అవాక్కయ్యాడు. భరత్ చంద్ర చారికి తండ్రి లేకపోవడంతో తల్లి కష్టపడి చదివిస్తోంది. కుటుంబ ఆర్థిక స్థితిగతుల గురించి ఆరా తీసిన కలెక్టర్ హనుమంతరావు టెన్త్ ఎగ్జామ్స్ కోసం ఎలా సన్నద్ధం అవుతున్నావని అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదువాలని విద్యార్థికి కలెక్టర్ సూచించారు. టెన్త్ పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతినెలా 5 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం చేస్తానని ఈ సందర్భంగా భరత్ చంద్రకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఫిబ్రవరి నెలకు సంబంధించి రూ. 5వేలను విద్యార్థి భరత్ చంద్ర చారికి అందించారు. చదువుకునేందుకు స్టడీ చైర్తో పాటు రైటింగ్ ప్యాడ్ను సైతం అందించారు.

# కొత్త రేషన్ కార్డుల జారీలో బిగ్ ట్విస్ట్..

తెలంగాణ కొత్త రేషన్ కార్డుల జారీ విషయంతో రేవంత్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త సాఫ్ట్వేర్ ఉపయోగించి అర్హులను సెలక్ట్ చేయాలని భావిస్తోంది. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉన్నవారికే కార్డులు మంజూరు చేయనున్నారు. గతంలో నిబంధనలకు విరుద్ధంగా కార్డుల పొందిన వారిని అర్హులుగా గుర్తంచనున్నట్లు సమాచారం.

తెలంగాణ సర్కార్ కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. రిపబ్లిక్ డే సందర్భంగా జనవరి 26న నాలుగు కొత్త పథకాలను ప్రారంభించగా.. అందులో రేషన్ కార్డుల జారీ కూడా ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవటంతో పెద్ద ఎత్తున అప్లికేషన్లు వచ్చాయి. దాదాపు 10 లక్షలకు పైగా దరఖాస్తులు రాగా.. గ్రామసభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తున్నారు. ఇప్పటికే మండలానికి ఓ గ్రామం చొప్పున రేషన్ కార్డుల మంజూరు చేశారు. మార్చి31 లోగా అర్హులైన అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.




అయికే అనర్హులకు కాకుండా అర్హులకు మాత్రమే కార్డులు మంజూరు చేయాలని సర్కార్ భావిస్తోంది. గతంలో అక్రమంగా కార్డులు పొందిన వారి కార్డులు కట్ చేయాలని సర్కార్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. రేషన్ కార్డులు పొందాలంటే కొన్ని నిబంధనలు ఉన్నాయి. పేదలకు మాత్రమే కార్డులు మంజూరు చేస్తారు. గ్రామీణ ప్రాంతంలో రూ. 1.50 లక్షలు, అర్బన్ రూ. 2 లక్షల్లోపు ఆదాయం ఉన్నవారికి కార్డులు జారీ చేస్తారు. ఇక భూ విస్తీర్ణం విషయానికి వస్తే.. తరి భూమి అయితే 3.5 ఎకరాలు, మాగాణి భూమి అయితే 7.5 ఎకరాలలోపు ఉండాలనే నిబంధనలు అమలు చేస్తున్నారు. ఈ నిబంధనలు పక్కాగా పాటించాలని సర్కార్ యోచిస్తోంది. అందుకు సరికొత్త సాఫ్ట్వేర్ ఉపయోగించి అర్హులను ఎంపిక చేయనుంది. 360 డిగ్రీ సాఫ్ట్వేర్ సాయంతో రేషన్ కార్డులకు అప్లై చేసుకున్న వారి ఆదాయ వివరాలను తెలుసుకోనున్నారు. ఆధార్ కార్డు ద్వారా స్కాన్ చేసి దరఖాస్తుదారులకు కారు, ఇండ్లు, ప్లాట్లు ఉన్నాయా? అనే విషయాన్ని పూర్తిగా పరిశీలిస్తున్నారు. ఒకవేళ నిబంధనలకు లోబడి లేకుంటే అలాంటి వారికి కార్డులు జారీ చేయరు. ఇప్పటికే కార్డుల పొందిన వారిని కూడా అనర్హులుగా ప్రకటించే ఛాన్స్ ఉంది. ఈ మేరకు అధికారులు కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగిదే రాష్ట్రంలో లక్షల మందికి ఉన్న రేషన్ కార్డులు పోయే పరిస్థితి ఏర్పడే ఛాన్సుంది.

# రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక అప్డేట్

రాష్ట్రంలో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల హడావుడి మొదలైంది. స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని అన్ని పార్టీలు భావిస్తున్నాయి. పోటీ చేసే అభ్యర్థులు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ ఇప్పటికే సూచించింది. అభ్యర్థులు కూడా పోటీకి సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై తెలంగాణ ఎన్నికల సంఘం నుంచి కీలక అప్డేట్ వచ్చింది.

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ఫీవర్ మొదలైంది. గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. మరో 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ కానుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హింట్ ఇచ్చారు. తాజాగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక అప్డేట్ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులు, బూత్లు సిద్ధం కాగా.. ఎన్నికల



నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కూడా ప్రారంభించింది. ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, పోలింగ్ సిబ్బంది నియామకానికి తెలంగాణ ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు సైతం జారీ చేసింది. బీసీ ప్రత్యేక కమిషన్ త్వరలోనే రిజర్వేషన్ల ఖరారుపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఆ నివేదిక ఆధారంగానే ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి ఎన్నికల సంఘానికి ఇవ్వనుంది. ఆ రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల సంఘం షెడ్యూలు విడుదలకు సిద్ధమైంది. పోలింగ్ సిబ్బందికి ఇప్పటికే శిక్షణను ప్రారంభించారు. ముందగా.. ప్రతి జిల్లాకు 10 మంది చొప్పున మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇచ్చారు. వీరి ద్వారా జిల్లాల్లోని మిగితా సిబ్బందికి శిక్షణ ఇప్పించనున్నారు. ఇప్పటికే మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ పూర్తి కాగా.. రేపటి నుంచి జిల్లాల్లో ట్రైనింగ్ ఇవ్వనున్నారు. సర్పంచ్, వార్డుమెంబర్లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఇతర సిబ్బందిని ఎంపిక చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం (ఫిబ్రవరి 5) అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. సిబ్బంది సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఒకటి లేదా రెండు దఫాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర

**మరో 15 రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ కానుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హింట్ ఇచ్చారు. తాజాగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక అప్డేట్ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్బాక్స్లు, బూత్లు సిద్ధం కాగా.. ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కూడా ప్రారంభించింది.**

ఎన్నికల సంఘం ఫిబ్రవరి 11న హైదరాబాద్లో అన్ని జిల్లాల కలెక్టర్లతో సమావేశం కానుంది. సమావేశం తర్వాత.. ఎన్నికల షెడ్యూలుపై స్పష్టత వచ్చే ఛాన్స్ ఉందని అధికారులు అంటున్నారు. మొత్తంగా ఫిబ్రవరి మూడో వారంలో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.



# ధవళేశ్వరం తరహాలో రోడ్డు కమ్ రైలు బ్రిడ్జ్..

బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలతో కలిసి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీలో పర్యటిస్తూ.. కేంద్ర మంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు నితిన్ గడ్కరి, ధర్మేంద్ర ప్రధాన్లను కలిసి పలు విజ్ఞప్తులు చేశారు. ముఖ్యంగా.. జనగామ నుంచి మొదలై సిరిసిల్ల వరకు వేస్తున్న నేషనల్ హైవే 368బీని వేములవాడ మీదుగా కోరుట్ల వరకు పొడిగించాలని కేంద్ర మంత్రిని కేటీఆర్ కోరారు. అలా అయితే టెంపుల్ టూరిజంతో పాటు కనెక్టివిటీ కూడా పెరుగుతుందని తెలిపారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. బీఆర్ఎర్ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి.. కేంద్ర మంత్రులను కలిశారు కేటీఆర్. ఈ క్రమంలో.. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరితో భేటీ అయిన కేటీఆర్ బృందం.. తెలంగాణలో జాతీయ రహదారి విస్తరణపై కీలక విజ్ఞప్తి చేశారు. నేషనల్ హైవే 368బీ జనగామ నుంచి మొదలై కోరుట్ల వరకు వేసే అవకాశం ఉన్నప్పటికి సిరిసిల్ల వరకే ఆగిపోతోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో ఇదే నితిన్ గడ్కరీ అనుమతి ఇచ్చారని గుర్తు చేశారు.

అయితే.. ఈ నేషనల్ హైవేను కోరుట్ల వరకు పొడగించినట్టయితే.. మార్గ మధ్యలో ఉన్న వేములవాడలోని రాజేశ్వరస్వామి దేవస్థానం, జగిత్యాలలోని కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం, ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాలు కూడా ఉన్నాయని ఫలితంగా టెంపుల్ టూరిజంను ప్రమోట్ చేసినట్టవుతుంది, కనెక్టివిటీ కూడా పెరుగుతుందని గడ్కరీకి విజ్ఞప్తి చేశామని తెలిపారు. నేషనల్ హైవే 368బీని మధ్య మానేరు (రాజరాజేశ్వర ప్రాజెక్టు) మీదుగా.. ధవళేశ్వరంలో ఉన్నట్టుగా రోడ్డు కం రైల్ బ్రిడ్జ్ కట్టాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. వేములవాడ మీదుగా కోరుట్ల వరకు పొడిగించినట్టయితే.. అక్కడ నేషనల్ హైవే 63 వస్తుందని.. దానికి అనుసంధానం చేయొచ్చని కేటీఆర్ తెలిపారు.

మరోవైపు.. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ను కూడా కేటీఆర్ బృందం కలిసింది. యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్కు వినతిపత్రం సమర్పించింది. యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందని తెలిపారు. తన అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ను కలిసినట్లు కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు.

సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారని కేటీఆర్ విమర్శించారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ.. కొత్త నిబంధనలు రూపొందించారని.. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆరోపించారు. నూతన నిబంధనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. యూజీసీ నిబంధనలపై అభ్యంతరాలను ఆరు పేజీలతో నివేదిక కేంద్రమంత్రికి ఇచ్చినట్లు వివరించారు. నిబంధనలను సవరించాలని మంత్రిని కోరామన్నారు. ఇలా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని చెప్పినట్టు కేటీఆర్ పేర్కొన్నారు.

## టీపీసీసీ చీఫ్‌తో అల్లు అర్జున్ మామ భేటీ..!



తెలంగాణలో రాజకీయాలు రోజు రోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో.. మరో ఇంట్రెస్టింగ్ సీన్ చోటుచేసుకుంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్తో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి భేటీ అయ్యారు. మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కాగా.. వీరిద్దరి భేటీలో ఏ ఏ అంశాల గురించి చర్చించారన్నది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠను రేకెత్తిస్తోంది.

అయితే.. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న చంద్రశేఖర్ రెడ్డి.. టికెట్ ఆశించిన భంగపడ్డారు. అనంతరం.. రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడిన సుమారు రెండు నెలల తర్వాత (ఫిబ్రవరి 2024లో) కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే.. హస్తం తీర్థం పుచ్చుకుని దాదాపు ఏడాది గడుస్తున్న వేళ.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్తో చంద్రశేఖర్ రెడ్డి భేటీ కావటం ఇప్పుడు సరికొత్త చర్చకు తెరలేపింది. అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారం తర్వాత చంద్రశేఖర్ రెడ్డి ఓమారు గాందీ భవన్కు వెళ్లగా..

అల్లుడు అల్లు అర్జున్ విషయం గరించి ఏమైనా మాట్లాడారా .. లేకపోతే రాజకీయ విషయాలు ఏమైనా చర్చించారా అన్నది ఇప్పుడు ఆసక్తి కలిగిస్తోంది. అయితే.. అల్లు అర్జున్ అరెస్ట్ సయయంలో డిసెంబర్ 24న కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్కు వెళ్లగా.. ఆ వ్యవహారంపై చర్చించేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ నిరాకరించడంతో మాట్లాడ కుండానే వెళ్లిపోయారు. దీనిపై.. స్పందించిన పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాత్రం.. గాంధీభవన్లో ప్రెస్మీట్ జరుగుతుండ గా చంద్రశేఖర్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఆయన బయటకు వెళ్లిపోయాక తనతో ఫోన్లో మాట్లాడారని.. మళ్లీ వచ్చి తనను కలుస్తానని చెప్పారని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొ చ్చారు. అయితే.. అల్లు అర్జున్ మామ చంద్రశేఖర్ రెడ్డి తన పాత మిత్రుడేనని, కాంగ్రెస్ వాది కూడా అని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డితో తప్పకుండా మాట్లాడుతానని.. ఏదైనా విషయాలు ఉంటే చర్చించుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మళ్లీ ఇన్ని రోజులకు కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి గాంధీ భవన్కు వచ్చి మహేష్ కుమార్ గౌడ్ను కలవడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# విజయ్ దేవరకొండ సినిమా చేయడం నా కూతురికి ఇష్టం లేదు..



విజయ్ దేవరకొండ, అనన్య పాండే జంటగా నటించిన సినిమా 'లైగర్'. ఈ చిత్రంతో విజయ్ బాలీవుడ్ కు వెళ్తే, అనన్య టాలీవుడ్ లో అడుగుపెట్టింది. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో మైక్ టైసన్, రమ్యకృష్ణ, రోనీత్ రాయ్ కీలక పాత్రలు పోషించారు. ఎన్నో అంచనాలతో వచ్చిన ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ అందరినీ డిజప్పాయింట్ చేసింది. అనన్యకు మళ్ళీ తెలుగులో ఆఫర్స్ లేకుండా చేసింది. అయితే తన కుమార్తె అసౌకర్యంగానే ఈ మూవీ చేయడానికి ఓకే చెప్పిందని ఆమె తండ్రి షాకింగ్ కామెంట్స్ చేసారు.

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబినేషన్ లో వచ్చిన సినిమా 'లైగర్'. బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే ఈ మూవీతోనే టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. 2022లో రిలీజైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ గా మారింది. సినిమాలో భాగమైన ప్రతి ఒక్కరి కెరీర్ లో భారీ పరాజయంగా మిగిలిపోయింది. అయితే ఈ సినిమాపై బాలీవుడ్ సీనియర్ నటుడు చంకీ పాండే కీలక వ్యాఖ్యలు చేశారు. అనన్యకు ఈ చిత్రంలో నటించడం ఇష్టం లేదని, అసౌకర్యంగానే ఒప్పుకుందని తెలిపారు.

చంకీ పాండే కూతురే అనన్య పాండే అనే సంగతి తెలిసిందే. హిందీ సినిమాల్లో హీరోయిన్ గా తెరంగేట్రం చేసిన ఈ బ్యూటీ.. 'లైగర్'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. తాజాగా ఈ చిత్రం గురించి చంకీ పాండే మాట్లాడుతూ.. "అనన్యకు ఈ సినిమా ఆఫర్ వచ్చినప్పుడు అసౌకర్యంగా ఫీలైంది. ఆ పాత్రకు తాను సెట్ కానని, చిన్న పిల్లలా కనిపిస్తానని భావించింది. కన్ఫ్యూజన్ లో ఉండిపోయింది. నా దగ్గరకు వచ్చి 'పాపా.. ఈ పాత్ర చేయడానికి నేను చాలా చిన్నదాన్ని' అని చెప్పింది. కానీ ఈ సినిమా చేయమని నేను చెప్పాను. ఇది పెద్ద కమర్షియల్ సినిమా అని, సక్సెస్ అయితే మంచి పేరొస్తుందని ఒప్పించాను" అని తెలిపారు.

'లైగర్' సినిమా రిలీజయ్యాక వచ్చిన రివ్యూలు చూసి తన కుమార్తె చెప్పింది నిజమేనని అనిపించిందని.. నిజంగానే ఆ పాత్రకు అనన్య చాలా యంగ్‌గా ఉందనే ఫీలింగ్ వచ్చిందని చంకీ పాండే అన్నారు. ఆ తర్వాత ఫలానా సినిమా చేయమని ఎప్పుడూ ఒత్తిడి చేయలేదని.. ఇప్పుడు స్క్రిప్ట్ విషయంలో పూర్తి నిర్ణయం తనదేనని చెప్పారు. ప్రజంట్ తనకు నచ్చిన సినిమాలు సెలెక్ట్ చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతోందని చంకీ పాండే చెప్పుకొచ్చారు. గతంలో అనన్య సైతం 'లైగర్' గురించి మాట్లాడుతూ.. కరణ్ జోహార్, తన తల్లిదండ్రులు చెప్పడం వల్లనే ఈ సినిమా చేసానని చెప్పింది. 'లైగర్' చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించారు. పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్, కరణ్ జోహార్ దీనికి నిర్మాతలు. పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ సినిమా ఏ దశలోనూ ప్రేక్షకులను ఆకట్టుకోలేదు. ఇందులో నత్తితో మాట్లాడే మిక్సెడ్ మార్షల్ ఆర్ట్స్ ఫైటర్ గా విజయ్ దేవరకొండ కనిపించారు. ప్రపంచ ప్రఖ్యాత బాక్సర్ మైక్ టైసన్ కూడా తీసుకొచ్చారు. కానీ కథలో విషయం లేకపోవడం, టేకింగ్ లో కొత్తదనం లేకపోవంతో బాక్సాఫీస్ దగ్గర తేడా కొట్టింది. సినిమా అట్టర్ ప్లాప్ అవ్వడంతో అనన్య పాండేకి తెలుగులో మళ్ళీ అవకాశాలు రాలేదు.

# భార్య నటించిన బోల్డ్ వెబ్ సిరీస్ నచ్చిందంటున్న నాగచైతన్య



యువసామ్రాట్ నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన 'తండేల్' సినిమా ఫిబ్రవరి 7వ తేదీన థియటర్లలో విడుదల కానుంది. చందూ మొండేటి దర్శకత్వంలో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మించారు. అగ్ర నిర్మాత అల్లు అరవింద్ సమర్పించారు. ఈ సినిమాపై అభిమానుల్లో, ట్రేడ్ లో మంచి అంచనాలున్నాయి. శోభితను పెళ్లి చేసుకున్న తర్వాత తన నుంచి వస్తోన్న సినిమా కావడంతో చైతూ ప్రత్యేకంగా భావిస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన భార్య గురించి పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.

అక్కినేని నాగచైతన్య నటించిన 'తండేల్' సినిమా మరికొన్ని గంటల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే ఈ చిత్రానికి మంచి బజ్ క్రియేట్ అయింది. కచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుందని చైతూ చాలా ధీమాగా ఉన్నారు. ఇక ప్రమోషన్స్ లో భాగంగా వరుసగా ఇంటర్వ్యూ ఇస్తున్న యువసామ్రాట్.. ఎక్కడికి వెళ్లినా తన సతీమణి శోభితా దూళిపాళ్ల గురించి మాట్లాడుతూ వస్తున్నారు. తన వైవాహిక జీవితానికి సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. శోభిత నటించిన వాటిల్లో తన ఫేవరేట్ సినిమాలను చైతన్య తాజా ఇంటర్వ్యూలో వెల్లడించారు.

శోభిత నటించిన 'మేడ్ ఇన్ హెవెన్' వెబ్ సిరీస్.. 'మేజర్' సినిమాలు అంటే తనకు ఎంతో ఇష్టమని నాగచైతన్య తెలిపారు. వాటిల్లో తన భార్య చాలా బాగా యాక్ట్ చేసిందని పేర్కొన్నారు. మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ జీవితం ఆధారంగా అడవి శేష్ హీరోగా తెరకెక్కిన 'మేజర్' మూవీలో శోభిత కీలక పాత్ర పోషించింది. రియల్ లైఫ్ పాత్ర స్ఫూర్తితో రాసుకున్న ప్రమోద రెడ్డి అనే క్యారక్టర్ లో మంచి పెర్ఫార్మన్స్ చూపించింది. ఇందులో ఆమె నటనకు ప్రశంసలు దక్కాయి. హీరో మహేష్ బాబు సొంత ప్రొడక్షన్ లో రూపొందిన ఈ చిత్రం.. 2022లో విడుదలై బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్టయింది. అలానే 2019లో శోభితా దూళిపాళ్ల నటించిన 'మేడ్ ఇన్ హెవెన్' సిరీస్ మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. దీంట్లో బాలీవుడ్ యాక్టర్ జిమ్ సరభ్ తో కలిసి కొన్ని బోల్డ్ సన్నివేశాల్లోనూ నటించింది. నాగచైతన్యను వివాహం చేసుకున్న తర్వాత యాంటీ ఫ్యాన్స్ ఎక్కువగా ఈ వీడియో క్లిప్పింగ్స్ నే సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేసారు. అయితే అలాంటి వెబ్ సిరీస్ తనకు బాగా నచ్చిందని, అందులో శోభిత యాక్టింగ్ బాగుందని చైతూ చెబుతున్నారు. అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ అవుతోంది. లాస్ట్ ఇయర్ వచ్చిన సీజన్-2 కు కూడా ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. సమంతతో విడిపోయిన తర్వాత కొన్నాళ్ళు ఒంటరి జీవితాన్ని గడిపిన నాగచైతన్య.. ఆ తర్వాత శోభితతో ఫ్రెండ్ షిప్ చేసారు. ఇద్దరి మధ్య స్నేహం కాస్తా ప్రేమగా మారడంతో, గతేడాది డిసెంబర్ నెలలో పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు. ఇప్పటికే వీరిద్దరూ తమ లవ్ స్టోరీ గురించి పలు సందర్భాల్లో మాట్లాడారు. ఇక చైతూ 'తండేల్' ప్రమోషన్స్ లో తన అర్ధాంగిపై ఇష్టాన్ని బయటపెడుతూ వస్తున్నారు. శోభితను ప్రేమగా బుజ్జితల్లి అని పిలుస్తానని ప్రీరిలీజ్ ఈవెంట్ లో చెప్పారు.



నాగ చైతన్య-సాయి పల్లవి జంటగా నటించిన తండేల్ చిత్రం రేపు (ఫిబ్రవరి 7) రిలీజ్ కాబోతుంది. ఇప్పటికే సినిమా ప్రమోషన్స్ గట్టిగానే చేసింది మూవీ టీమ్. ఓ మంచి లవ్ స్టోరీ అంటూ బజ్ కూడా బాగానే ఉంది. ఇక ఈ సినిమా విజయంపై టీమ్ అయితే చాలా నమ్మకంగా ఉంది. దేవిశ్రీ ప్రసాద్, డైరెక్టర్ చందు మొండేటి అయితే రిలీజ్‌కి ముందే సంబరాలు మొదలుపెట్టేశారు.

అక్కినేని నాగ చైతన్య కెరీర్‌లోనే భారీ బడ్జెట్ చిత్రంగా రూపొందింది తండేల్. చందు మొండేటి తెరకెక్కించిన ఈ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించింది. దేశభక్తితో పాటు ఓ మంచి లవ్ స్టోరీగా తండేల్ తీసినట్లు మూవీ టీమ్ చెబుతుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్, పాటలకి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా బుజ్జితల్లి, హైలెస్సో హెలస్సా పాటలు అయితే రిపీట్ మోడ్‌లో మోగుతున్నాయి.



# దేవిశ్రీ ప్రసాద్ డ్యాన్స్

ఇలాంటి వేళ రిలీజ్‌కి ముందే సంబరాలు మొదలుపెట్టేసింది మూవీ టీమ్. తాజాగా మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్, డైరెక్టర్ చందు మొండేటి మిక్సింగ్ థియేటర్లో స్టెప్పులేస్తున్న వీడియో బయటికొచ్చింది. "వస్తున్నాం దుల్లగొడుతున్నాం".. అంటూ తాజాగా గీతా ఆర్ట్స్ ఓ వీడియో పోస్ట్ చేసింది. ఇందులో హైలెస్సో హెలస్సా పాట చూసి సడెన్‌గా దేవిశ్రీ స్టెప్పులు వేయడం మొదలుపెట్టారు. ఇక దేవితో కలిసి చందు మొండేటి కూడా డ్యాన్స్ ఇరగదీశారు. స్క్రీన్ మీద సాయి పల్లవి చేసిన డ్యాన్స్‌ని చూసి అలానే డీఎస్పీ స్టెప్పులు వేయడం క్యూట్‌గా ఉంది. ఈ వీడియో చూసి ఫ్యాన్స్ తెగ కామెంట్లు పెడుతున్నారు. సినిమా సూపర్ హిట్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమాని తీసిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కి దొరికిపోయిన భారత జాలర్ల కథే తండేల్. ఇందులో ఓ మంచి లవ్ స్టోరీని కలిపారు. ఈ సినిమాలో తండేల్ రాజు పాత్రలో నాగ చైతన్య నటిస్తు న్నారు. సత్య (బుజ్జితల్లి)గా సాయి పల్లవి కనిపించబోతున్నారు. ఇప్పటికే వీరి కాంబోలో వచ్చిన లవ్ స్టోరీ చిత్రం సూపర్ హిట్ అయింది. ఇప్పుడు మళ్లీ అదే కాంబోలో బ్లాక్ బస్టర్ కొడుతున్నామంటూ అక్కినేని ఫ్యాన్స్ అంటున్నారు. సాయి పల్లవి రీసెంట్‌గా అమరన్ చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకుంది. ఈ సినిమాలో ఆమె నటనకి మంచి మార్కులు పడ్డాయి. ఇప్పుడు బ్యాక్ టూ బ్యాక్ మరో స్ట్రాంగ్ క్యారెక్టర్‌తో సాయి పల్లవి ఆడియన్స్‌ని పలకరిస్తుంది. ఇక నాగ చైతన్యకి కూడా సరైన హిట్ పడి చాలా కాలం అయిపోయింది. ఈ సినిమాతో ఆ హిట్టు దక్కుతుందని చైతూ ఆశగా ఉన్నారు.

# ఇంత దారుణం ఏంటో మోనాలిసా...

ప్రయాగ్‌రాజ్‌లో పూసల దండలు అమ్ముకునే మోనాలిసాను సోషల్ మీడియా ప్రపంచానికి పరిచయం చేసింది. ఆమె అందానికి జనాలు ఫిదా అవ్వడంతో.. ఇప్పుడు ఏకంగా బాలీవుడ్‌లో సినిమా చేసే అవకాశం ఆమెకు లభించింది. అయితే మోనాలిసాకు సంబంధించిన రోజుకో ఫేక్ పోస్టు బయటకు వస్తోంది. 16 ఏళ్ల మోనాలిసా 60 ఏళ్లకు దగ్గరున్న సల్మాన్ ఖాన్‌ను పెళ్లాడినట్లు సోషల్ మీడియాలో ఓ పోస్టు కనిపించింది. ఇది ఏఐ ద్వారా క్రియేట్ చేసిందని సజగ్ తేల్చింది.

మహా కుంభ మేళాలో పూసల దండలు అమ్ముతూ వెలుగులోకి వచ్చిన మోనాలిసా ఇప్పుడు సెలబ్రిటీగా మారిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియా ద్వారా అందరికీ తెలిసిన ఆమె.. త్వరలోనే సినిమాల్లో నటించనుంది. మోనాలిసాకు సంబంధించి నిత్యం వార్తలు బయటకు వస్తూనే ఉన్నాయి. అయితే ఇదే సమయంలో కొన్ని ఫేక్ పోస్టులు కూడా సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. మోనాలిసా న్యూ లుక్ అంటూ ఈ మధ్యే ఓ పోస్టు వైరల్ కాగా.. తాజాగా మరో పోస్టు వైరల్ అవుతోంది. అదేంటో చూద్దాం..



'సల్మాన్ ఖాన్ పెళ్లి చేసుకున్నాడు - పాట్నాలో' అని అర్థం వచ్చే హిందీ క్యాప్షన్‌తో సల్మాన్ ఖాన్, మోనాలిసా వధూవరుల వస్త్రధారణలో ఉన్న ఫొటోను నేహా ఖాన్ రియాక్షన్ అనే ఫేస్‌బుక్ పేజీలో ఫిబ్రవరి 4న పోస్టు చేశారు. ఈ ఫొటోను 1.8 వేల మంది లైక్ చేయగా.. 134 కామెంట్లు వచ్చాయి. వైరల్ అవుతోన్న ఈ ఫొటో నిజమేనా అని తేల్చడం కోసం



సజగ్ టీమ్ గూగుల్‌లో మోనాలిసా అని సెర్చ్ చేయగా.. ఆమె పెళ్లికి సంబంధించి ఎలాంటి కథనాలు కనిపించలేదు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన మోనాలిసా భోంస్లే వయసు 16 సంవత్సరాలేనని మీడియా కథనాల్లో కనిపించింది. ఇండియాలో అమ్మాయిల పెళ్లి వయసు 21 ఏళ్లు కావడంతో.. 16 ఏళ్ల మోనాలిసా అప్పుడే పెళ్లి చేసుకుంటుందని అనుకోలేం. అంతే కాకుండా సల్మాన్ ఖాన్ వయసు కూడా 59 ఏళ్లు. దీంతో మోనాలిసాకు సంబంధించి అనేక ఫేక్ ఫొటోలు, ఏఐతో రూపొందించిన ఫోటోలు ఇటీవలి కాలంలో బయటకు రావడంతో సజగ్ ఇది కూడా ఫేక్ అయ్యి ఉంటుందని భావించింది. హైవ్ మోడరేషన్ టూల్ ద్వారా ఇది ఏఐతో రూపొందించిన ఇమేజ్ అవునో కాదో అని పరీక్షించగా.. 99.9 శాతం ఇది ఏఐ సాయంతో రూపొందించిన ఫొటో లేదా డీప్ ఫేక్ ఫొటో అని తేలింది.

ఫేక్ ఇమేజ్ డిటెక్టర్ అనే టూల్ సైతం ఇది కంప్యూటర్ జనరేటెడ్ లేదా మాడిఫైడ్ ఇమేజ్ అని అంచనా వేసింది. దీంతో వైరల్ అవుతోన్న సల్మాన్-మోనాలిసా పెళ్లి ఫొటో ఫేక్ అని సజగ్ టీమ్ నిర్ధారించింది.

ఫేస్ బుక్ పేజీలో పోస్టు చేసిన సల్మాన్ పెళ్లి ఫొటో ఫేక్. ఏఐ ద్వారా రూపొందించిన ఫొటోను ఇలా సోషల్ మీడియాలో పోస్టు చేశారు. సల్మాన్ ఖాన్ పెళ్లి చేసుకుంటే అది అతి పెద్ద అవుతుంది. కానీ మీడియాలో ఎక్కడా దీనికి సంబంధించిన కథనాలు కనిపించలేదు. దీంతో ఇది ఫేక్ పోస్టు అని సజగ్ టీమ్ తేల్చింది.

# ముఖం మీదే తలుపేసిన జాన్వీ..



బాలీవుడ్‌లో కపూర్ ఫ్యామిలీ ఎంత పెద్దదో అందరికీ తెలిసిందే. తరాలు గడుస్తున్నా ఆ ఫ్యామిలీ ప్రభావం బాలీవుడ్‌పై నడుస్తూనే ఉంది. ఆ కపూర్ ఫ్యామిలీలో ఒకరే అర్జున్ కపూర్. బాలీవుడ్ స్టార్ నిర్మాత బోనీ కపూర్ కుమారుడే అర్జున్. ఇప్పటివరకూ ఎన్నో సినిమాల్లో హీరోగా నటించాడు అర్జున్. కానీ సరైన హిట్ మాత్రం పడలేదు. దీంతో అర్జున్‌పై సోషల్ మీడియాలో ట్రోల్స్‌కి కొదవ లేదు. తాజాగా అర్జున్‌కి సంబంధించిన ఓ వీడియో వైరల్ అవుతోంది.

జాన్వీ కపూర్‌కి చెల్లెలితో పాటు ఓ అన్నయ్య కూడా ఉన్నాడన్న సంగతి చాలా తక్కువ మందికి తెలుసు. అతని పేరే అర్జున్ కపూర్. అయితే డైరెక్ట్‌గా అన్నయ్య కాదు.. స్టెప్ బ్రదర్ అన్నమాట. అంటే జాన్వీ తండ్రి బోనీ కపూర్ మొదటి భార్య సంతానం అర్జున్ కపూర్. పేరుకి సవతి తల్లి కూతుళ్లు అయినా కూడా జాన్వీ, ఖుషీ ఇద్దరినీ చాలా ప్రేమగా చూసుకుంటాడు అర్జున్. రక్షా బంధన్ నుంచి ఏ పండగ వచ్చినా సరే వీళ్లతో కలిసే జరుపుకుంటాడు.

అయితే ఫ్యామిలీ లైఫ్ పక్కన పెడితే కెరీర్ పరంగా మాత్రం అర్జున్‌కి చాలా బ్యాడ్ టైమ్ నడుస్తోంది. ఎంతలా అంటే ఏ సినిమా చేసినా హిట్టు మాట పక్కన పెడితే భారీ డిజాస్టర్లు అవుతున్నాయి. మొన్నా మధ్య అయితే అర్జున్ కపూర్ నటించిన 'ది లేడీ కిల్లర్' చిత్రం కలెక్షన్ల పరంగా ఇండియన్ సినిమా చరిత్రలోనే ది వరస్ట్ మూవీగా రికార్డు సృష్టించింది. కనీసం రూ.70 వేల కలెక్షన్లు కూడా ఈ సినిమా రాబట్టలేకపోయింది. దీంతో అర్జున్‌పై సోషల్ మీడియాలో తెగ ట్రోల్స్ వస్తుంటాయి. అయినా కూడా తన పని తాను చేసుకుంటూ విమర్శలని కూడా గౌరవంగా తీసుకుంటాడు అర్జున్.

ఇక తాజాగా అర్జున్‌కి సంబంధించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో జాన్వీ కపూర్ తన బాయ్ ఫ్రెండ్ శిఖర్ పహాడియాతో కలిసి ఇంట్లోకి వెళ్లింది. అయితే డోర్ దగ్గర అర్జున్ కపూర్ ఉన్నా వాళ్లిద్దరూ పట్టించుకోకుండా లోపలికి వెళ్లిపోయారు. ఆ వెంటనే డోర్ క్లోజ్ అయింది. ఆ సమయంలో అర్జున్ ఫొటోలకి పోజులిస్తున్నాడు. ఆ వెంటనే వెనక్కి తిరిగి చూసేసరికి డోర్ క్లోజ్ అయి ఉంది. దీంతో కాలింగ్ బెల్ కొట్టి డోర్ ఓపెన్ అయ్యాక అర్జున్ లోపలికి వెళ్లాడు. సింపుల్‌గా వీడియో ఉన్నది ఇదే. అయితే ఈ వీడియోని షేర్ చేస్తూ కొంతమంది నెటిజన్లు అర్జున్‌ని ట్రోల్ చేస్తున్నారు. ఆడియన్స్ మాత్రమే కాదు ఇంట్లో వాళ్లు కూడా అర్జున్‌ని పట్టించుకోవడం లేదు అంటూ కామెంట్లు చేస్తున్నారు. కానీ కొంతమంది మాత్రం అర్జున్‌కి సపోర్ట్ చేస్తూ మాట్లాడుతున్నారు. ఆ వీడియోలో జాన్వీ డోర్ క్లోజ్ చేయలేదని అది ఆటోమేటిక్ డోర్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇక వీడియో విషయానికొస్తే ఇది గతేడాది నవంబర్‌లో జరిగిన ఘటనగా తెలుస్తోంది. ఈ పాత వీడియోని ఇప్పుడు మళ్లీ సోషల్ మీడియాలో షేర్ చేసి మరీ అర్జున్‌ని ట్రోల్ చేస్తున్నారు. ఇక అర్జున్.. బాలీవుడ్ ఐటెం బాంబ్ మలైకా అరోరాతో మొన్నటివరకూ రిలేషన్‌లో ఉన్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,